నవతెలంగాణ 1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శుక్రవారం 27 జనవరి 2023

## పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడానికి తల్లిదండ్రుల బారులు



**నవ తెలంగాణ-న్యాల్‌కల్**

రాఘవాపూర్ పంచవటి సరస్వతీ ఆలయంలో వసంత పంచమి సందర్భంగా గురువారం చిన్నారులకు అక్షరాభ్యాసం చేసేందుకు ప్రజలు బారులు తీరారు. ఆలయ పీఠాధిపతి కాశీనాథ్ బాబా ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు యజ్ఞం, హెూమాలు చేశారు. మనూర్, నారాయణఖేడ్, న్యాల్‌కల్ మండలాలతో పాటు రాఘవాపూర్, చాల్కి, అమీరాబాద్, కాకిజన్‌వాడ మహిళలు బోనాలు సమర్పించారు. మంజీర నదిలో అంకమ్మ గంగమ్మ తల్లికి హారతులిచ్చారు. భక్తులకు అన్నదానం చేశారు. రాఘవాపూర్ ఉపసర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఆలయ అర్చకులు అయ్యప్పస్వామి పాల్గొన్నారు.

## చేనేత కళాకారులకు ప్రభుత్వం అండ

### హస్త కళ ప్రదర్శనను ప్రారంభించిన ఎమ్మెల్యే మాణిక్ రావు



**నవతెలంగాణ-జహీరాబాద్**

చేనేత కళాకారులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. గురువారం జహీరాబాద్ పట్టణంలోని శ్రీనివాస్ మహల్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన చేనేత హస్త కళా ప్రదర్శనను ఎమ్మెల్యే ప్రారంభించారు. గతంలో ఏ ప్రభుత్వాలు కూడా చేనేత కళాకారులకు ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. తెలంగాణ ఏర్పడిన అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్ చేనేత కార్మికుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని తెలిపారు. ప్రదర్శనలోని పోచంపల్లి, మంగళగిరి, పొందూరు ఖాది వస్త్రాల వివరాలను అడిగి తెలుసుకున్నారు, హైదరాబాద్ ముత్యాలను ఆయన తిలకించారు. ప్రదర్శనలో ప్రజలకు అవసరమైన గృహ ఉపయోగ మైన వస్తువులు ఏర్పాటు చేయడం మంచిదని అన్నారు. ఆత్మ చైర్మన్ పెంట రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ గుండప్ప, పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోహిఉద్దీన్, ఎస్సి సెల్ అధ్యక్షులు బండి మోహన్, ఇజ్రాయేల్ బాబీ, సత్యం ముదిరాజ్, ఉపేందర్ పాల్గొన్నారు.






















# ప్రగతి పథకంలో ఉమ్మడి మెదక్

- మూడు జిల్లా కలెక్టరేట్లలో గణతంత్ర వేడుకలు
- జాతీయ జెండా ఎగరేసిన కలెక్టర్లు
- అధికారులు, ఉద్యోగులకు ఉత్తమ పురస్కారాలు
- అలరించిన నృత్య ప్రదర్శనలు

**నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి**

అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతో ఉమ్మడి మెదక్ జిల్లా ప్రగతి పథకంలో దూసుకుపోతోందని జిల్లా కలెక్టర్లు పేర్కొన్నారు. 74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ జిల్లా కలెక్టర్లు జాతీయ జెండాను ఎగరేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. సంవత్సర కాలంలో జిల్లాల్లో అమలవుతున్న వివిధ అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు గురించి వివరించారు. అనంతరం వివిధ స్కూల్స్ విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నారు. వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులకు ఉత్తమ సేవలందించినందుకు గాను ఉత్తమ పురస్కారాలను అందజేశారు.

**అభివృద్ధిలో సంగారెడ్డి ప్రథమం: కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్**

అభివృద్ధి, సంక్షేమ పథకాల అమల్లో సంగారెడ్డి జిల్లా ప్రథమ స్థానంలో నిలుస్తుందని కలెక్టర్ ఎ.శరత్ అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం జిల్లాలో పది విడతల్లో 2.80946 మంది రైతులకు రూ.3111 కోట్ల సాయం రైతు బంధు కింద అందజేశామన్నారు. రైతు బీమా కింద 5962 మందికి రూ.298.1 కోట్లు అందాయన్నారు. రైతులు పండించిన పంటను నిల్వ చేసేందుకు రూ.42 కోట్ల వ్యయంతో 22 గిడ్డంగుల్ని నిర్మించామన్నారు. సింగూరు ప్రాజెక్టుపై సంగమేశ్వర, బసవేశ్వర లిఫ్టు స్కీమ్స్ పూర్తయితే జహీరాబాద్, ఆందోల్, సంగారెడ్డి, నారాయణఖేడ్ నియోజకవర్గాల్లో3.84 లక్షల ఎకరాలకు సాగునీరందే అవకాశముందన్నారు. మత్స్య సంపదను పెంచేందుకు జిల్లాలో 15.11 లక్షల చేపల్ని వదిలినట్లు తెలిపారు. 22 మండలాల్లో పాలసేకరణ జరుగుతుందన్నారు. 18754 మంది పెంపకందార్లకు సబ్సిడీ గొర్రెల్ని పంపిణీ చేశామన్నారు. జిల్లాలో పండిన 18,75936 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసి రాష్ట్రంలోని 32 జిల్లాల్లో సంగారెడ్డి ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. జిల్లాలో 944 ఆవాసాల్లో నివశిస్తున్న ప్రజలకు మిషన్‌భగీరథ పథకం కింద రక్షిత మంచినీటిని సరఫరా చేస్తున్నామన్నారు. 8 మున్సిపాలిటీల్లో రూ.38.50 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్లు, జహీరాబాద్‌లో సమీకృత మార్కెట్ సముదాయం నిర్మించామన్నారు. గ్రామాలు, పట్టణాల్లో వైకుంఠదామాల పనులు జరుగుతున్నాయన్నారు.జిల్లాలో 5920 డబుల్‌బెడ్ రూం ఇళ్లను రూ.338.11 కోట్ల వ్యయంతో నిర్మించి అర్హులైన లబ్దిదారులకు అందజేస్తున్నామన్నారు. ప్రతి నెలా జిల్లాలో ఆసరా కింద రూ.36 కోట్లు పంపిణీ జరుగుతుందన్నారు. మహిళా సంఘాలకు రూ.847 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలిచ్చినట్లు తెలిపారు. టీఎస్‌ఐపాస్ ద్వారా 318 యూనిట్లకుకు సంబంధించి 529 అనుమతులిచ్చామన్నారు. వీటిలో 23 వేల మందికి ఉపాధి లభించిందన్నారు. కళ్యాణలక్ష్మీ, షాదీముభారక్ కింద 46 వేల మంది ఆర్థిక సాయం అందించామన్నారు. సీఎం కేసీఆర్ ప్రత్యేక నిధుల నుంచి రూ.527 కోట్లతో రోడ్ల నిర్మాణం జరుగుతుందన్నారు. దళిత బంధు కింద జిల్లాలో 444 మంది వివిద యూనిట్లు మంజూరిచ్చామన్నారు. జిల్లాలో మెడికల్ కళాశాల ప్రారంభించుకున్నామని, దీంతో అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. కంటి వెలుగు కార్యక్రమానికి మంచి స్పందన వస్తుందన్నారు.

**గణతంత్ర స్ఫూర్తితో ముందడుగు: హరీశ్, మెదక్ కలెక్టర్**

గణతంత్ర దినోత్సవ స్ఫూర్తితో మరింత ముందగు సాధించాలని కలెక్టర్ డాక్టర్ హరీష్ అన్నారు. గురువారం ఆయన జెండావిష్కరణ చేసిన అనంతరం మాట్లాడారు. జిల్లాలో వ్యవసాయ రంగం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. 2.43 లక్షల ఎకరాల్లో పంటలు సాగవుతున్నాయన్నారు. 23490 మంది రైతులకు రూ.173 కోట్ల రైతు బంధు అందిందన్నారు. 91379 మంది రైతులు పండించిన 393578 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. జిల్లాలో రూ.668 కోట్ల వ్యయంతో మిషన్‌భగీరథ పనులు పూర్తి చేసి తాగునీరు అందిస్తున్నామన్నారు. 469 గ్రామ పంచాయతీల్లో ప్రకృతి వనాలు, వైకుంఠదామాలు, క్రీడా ప్రాంగణాలు, సీసీ రోడ్ల వంటి అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ఆసరా పించన్లు, కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ వంటి సంక్షేమ పథకాలతో లక్షలాది కుటుంబాలు లబ్ధిపొందుతున్నాయన్నారు. 256 మందికి దళిత బంధు కింద యూనిట్లు ఇచ్చామన్నారు. 759 పరిశ్రమలకు అనుమతులివ్వడం వల్ల వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభించాయన్నారు. మత్స్య సంపద పెంచేందుకు జిల్లాలో 1617 చెర్వుల్లో 5 కోట్ల చేపపిల్లల్ని పంపిణీ చేశామన్నారు.

**ఉత్తమ సేవలకు పురస్కారాలు**

**నవతెలంగాణ-సంగారెడ్డి**

74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిద శాఖల్లో ఉత్తమ సేవలందించిన అధికారులు, ఉద్యోగులకు పురస్కారాలు అందజేశారు. జిల్లా కలెక్టర్ ఎ.శరత్, అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డి చేతుల మీదుగా ప్రసంశా పత్రాలు, సీల్డ్ అందజేశారు. సంగారెడ్డి ఆర్డీఓ ఎం.నగేష్, నారాయణఖేడ్ ఆర్డీఓ అంబదాస్ రాజేశ్వర్, జహీరాబాద్ ఆర్డీఓ రమేష్, జెడ్పీ సీఈఓ ఎల్లయ్య, డీఆర్‌డీఎ శ్రీనివాసరావు, డీపీఓ సురేష్‌మోహన్, డీసీఓ ప్రసాద్, డీఎంహెచ్ఓ డాక్టర్ గాయత్రి, జిల్లా అటవీ అధికారి శ్రీధర్‌రావు, డీఈఓ రాజేశ్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఫిరంగి, పంచాయతీరాజ్ ఈఈ జగదీశ్, ఈఈ పబ్లిక్ హెల్త్ వీరప్రతాప్, ఆర్ అండ్ బీ ఎస్ఈ వసంత్ నాయక్, ఈఈ సురేష్, ఈఈ టీఎస్ఎంఎస్ఐడీఐసీ సుబ్బారావు, ఇరిగేషన్ ఎస్ఈ మురళీధర్, వ్యవసాయాధికారి నర్సింహ్మారావు, డీఎస్ఓ వనజాత, డీఎంసీఎస్ సుగుణబాయి, మార్కెటింగ్ డిఎం శ్రీదేవీ ఉత్తమ పురస్కారాలు అందుకున్నారు. వీరితో పాటు పోలీస్ శాఖ, వివిద ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలందించిన వందలాది మంది ఉద్యోగులకు ఉత్తమ పురస్కారాలు అందజేశారు.

**నవతెలంగాణ-ఐడీఏ బొల్లారం :** బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని పోచమ్మ బస్తీ, బీరప్ప బస్తీ, ఐ.డీ.ఏ బస్తీ, గాంధీనగర్, వైయస్సార్ కాలనీ, బి.సి. కాలనీలలో గురువారం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు మహాత్మాగాంధీ, రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. మున్సిపల్ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త బస్టాండ్ సమీపంలో ఆటో యూనియన్ నాయకులకు వి.వి.ఆర్ ఫౌండేషన్ తరుపున డ్రెస్ కోడ్ దుస్తులను కౌన్సిలర్ చంద్రారెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్స్ గోపాలమ్మ , రాధా , చంద్రయ్య, కోప్షన్ మెంబర్ మునీర్ , కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి , స్థానిక నాయకులు రాజ్ గోపాల్ (బొల్లారం మున్సిపల్ బి.ఆర్.ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు), సంపత్ రెడ్డి , చంద్రారెడ్డి , చక్రపాణి(బొల్లారం మున్సిపల్ బి.సి. సెల్ అధ్యక్షులు), మోహన్ రెడ్డి, దీనానాథ్, రాజారాం, జె.జె. సింగ్ , వెంకటయ్య, పరుశురాం, సత్యనారాయణ, రాములు, వెంకట్, రవితేజ, రమేష్, రాజశేఖర్, శైలేష్ , మహిళలు, ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-పటాన్‌చెరు:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లో గురువారం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు మువ్వన్నెల జెండాను ఎగురవేసి వందనం చేశారు. ఎన్‌సీసీ క్యాడెట్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, భద్రతా సిబ్బందికి జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేసి సత్కరించారు. ఎన్‌సీసీ-ఎన్ఎస్-ఎస్-స్టూడెంట్ లెఫ్, స్పోర్ట్స్ విద్యార్థులు, సెక్యూరిటీ సిబ్బంది చేసిన కవాతు గణతంత్ర శోభను మరింత పెంచింది. గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.సీతారామయ్య, స్కూల్ ఆఫ్ ఫార్మశీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జీఎస్ కుమార్, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ దత్తాత్రి కె.నగేష, కెరీర్ గైడెన్స్ సెంటర్ డైరెక్టర్ నాతి వేణుకుమార్, పలు విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, సహ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-నారాయణఖేడ్:** నారాయణఖేడ్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద టీపీసీసీ ఉపాధ్యక్షులు డాపట్లోల సంజీవరెడ్డి గురువారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. పట్లోల చంద్రశేఖర్ రెడ్డి, పట్లోల సుధాకర్‌రెడ్డి, జిల్లా నేత బోజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు .మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ శంకర్ సెట్. కౌన్సిలర్లు రాజేష్ చౌహన్. సద్దాం. హన్మడ్లు. వివేకానంద.అశోక్ రెడ్డి %జుఋఎం% చెర్మన్.మాజీ ఎంపీటీసీ లు సర్పంచ్ లు ప్రజా ప్రతినిధులు అనుబంధ సంఘ నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**నవ తెలంగాణ-వట్‌పల్లి:** గణతంత్ర వేడుకలు గురువారం మండలంలోని గ్రామాల్లో ఘనంగా జరిగాయి. పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ అంబర్యా జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ రాధాబాయ్, ఎంపీడీవో జగదీశ్వర్, రమేష్ చౌహన్, ఏపీవో చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ సెక్రటరీ, ఆయా గ్రామ పంచాయతీలలో సర్పంచులు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో హెచ్ఎంలు, వట్పల్లి లైన్స్ క్లబ్ వద్ద లైన్స్ క్లబ్ చైర్మన్ పెద్దన్న, అంగన్వాడీ కేంద్రాల వద్ద అంగన్వాడీ టీచర్లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ పాత్ర కృష్ణవేణి, ఎంపీఓ యూసుబ్, కార్యదర్శులు స్థానిక సర్పంచ్ సురేఖ, ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

**నవతెలంగాణ-సంగారెడ్డి:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని ఆత్మకూర్ నగేష్ క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ నియోజకవర్గ సీనియర్ నాయకులు ఆత్మకూర్ నగేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ బిఆర్ఎస్ నాయకులు కొరమని కృష్ణ, తిరుపతి రెడ్డి, నర్సింలు, దేవి సింగ్, బిసి సంఘం నాయకులు శ్రీశైలం, నరేష్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**నవ తెలంగాణ- సదాశివపేట:** సీపీఐ కార్యాలయం ముందు గురువారం జాతీయ పతాకాన్ని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం తాజొద్దీన్ ఎగరేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సిపిఐ మండల కార్యదర్శి శంకరప్ప ముస్తఫా ఎం రమేష్ మహిళా సమాచార జిల్లా కార్యదర్శి ఆ లక్ష్మి రాధా అనుసూజ పూలమ్మ మరియమ్మ బుజ్జమ్మ లక్ష్మి యూసుఫ్ రైమా బేగం తదితరులు పాల్గొన్నారు. సదాశివపేట పట్టణ ఆర్టీసీ కార్మికులు గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధుడు మునిపల్లి రామచందర్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్, స్వాతంత్ర్య సమరయోధు లవారసులు జిల్లా అధ్యక్షులు మునిపల్లి రమేష్, ప్రధాన కార్యదర్శి కూచిని సతీష్, ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-కంది:** కంది మండల కేంద్రంలోని తహసీల్దార్, ఎంపీడీఓ తదితర కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీఓ విశ్వప్రసాద్, ఎంపీపీ సరళ పుల్లారెడ్డి, వైస్ ఎంపీపీ లక్ష్మణ్ గౌడ్, సర్పంచ్ విమల వీరేశం, టీఆర్ఎస్ నాయకులు శంకర్‌గౌడ్, నందా కిషోర్, వరకుమర్, ఖాజాఖాన్, మోహన్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

**నవ తెలంగాణ-జహీరాబాద్:** గణతంత్ర ఫలాలు అందరికీ అందే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టీపీసీసీ నాయకులు వై నరోత్తం అన్నారు. గురువారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా టీపీసీసీ నాయకులు వై.నరోత్తం జహీరాబాద్ పట్టణంలోని ఫ్రూట్ మార్కెట్ అసోసియేషన్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. జహీరాబాద్ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం, ఓవర్ బ్రీడ్జ్ రాంనగర్ పెట్రోల్ పంప్ వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. అసోసియేషన్ అధ్యక్షులు, మహ్మద్ ఖాజా మియా, యూసుఫ్ షరీఫ్, మహ్మద్ జాఫర్, మహ్మద్ యూసుఫ్, నస్రుల్లా ఖాన్, చెంగల్ జైపాల్, రాజేందర్ తదితరులు ఉన్నారు.

**నవతెలంగాణ-జిన్నారం :** జిన్నారం మండలంలో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మండల ప్రజలు అధికారులు వివిధ సంస్థలు సంఘాలు రాజకీయ పార్టీలు యువజన సంఘాలు జాతీయ పతాకాలను ఎగరేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ దశర త్ సింగ్ రాథోడ్,సిఐ వేణు కుమార్ ఎస్సై విజయ్ కుమార్ ఎంపీడీవో రాములు ఎంపీపీ రవీందర్ గౌడ్ స్థానిక సర్పంచ్ అంతి రెడ్డి గారు లావణ్య శ్రీనివాస్ రెడ్డి ఉప సర్పంచ్ నీలం సంజీవ ఎంపీటీసీ కోరబోయిన లావణ్య నరేష్,గ్రామపంచాయతీ వార్డు సభ్యులు,వివిధ పార్టీల నేతలు ,నాయకులు ప్రతాప్ రెడ్డి ,రాజిరెడ్డి,పుట్టి భాస్కర్,ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్ ప్రిన్సిపల్ సార శ్రీనివాస్ ,వ్యవసాయ అధికారి రవీంద్రనాథ్ రెడ్డి యువజన సంఘాల నాయకులు ముదిరాజ్ సంఘ ప్రతినిధులు అంబేద్కర్ సంఘ సభ్యులు బిజెపి, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలు పాల్గొన్నారు. మండల కేంద్రమైన జిన్నారంలోని స్థానిక ప్రతి వైద్యానికేతన్ హై స్కూల్లో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రిన్సిపల్ సారా శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. జంగంపేటలో ఎంపీటీసీ వెంకటేశం గౌడ్, సర్పంచ్ వెంకటయ్య, ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

**నవతెలంగాణ-సంగారెడ్డి:** సంగారెడ్డిలోని జిల్లా కోర్టులో గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లా జడ్జి శశిధర్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సంగారెడ్డి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతుల ప్రదానం చేశారు. కార్యక్రమంలో జడ్జిలు రాజు సుదర్శన్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, ప్రభుదాన్యం, సుభాష్, కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

**నవతెలంగాణ-కోహీర్:** కోహీర్ మండలంలో గురువారం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్, ఎంపీపీ కార్యాలయం, పోలీసుస్టేషన్, వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

**నవ తెలంగాణ-కల్హేర్ :** కల్హేర్, సిర్గాపూర్, నిజాంపేట్ మండలాల్లో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో సుజాత, ఇంచార్జ్ ఎంపీడీవో సంగ్రామ్, ఎమ్మార్వో నాగేశ్వరరావు, డప్పురత్నం, ఎస్సై ప్రశాంత్, సిర్గాపూర్‌లో ఎస్సై నారాయణ, సిర్గాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మండల విద్యాధికారి డాక్టర్ విజయ్ కుమార్, నిజాంపేట్ ప్రభుత్వ ఆసుపత్రిలో మండల వైద్య అధికారి డాక్టర్ రాహుల్ చౌహన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సిర్గాపూర్ గ్రామపంచాయతీ వద్ద స్వప్న శంకరయ్య స్వామి, కల్హేర్ గ్రామపంచాయతీ వద్ద లక్ష్మీ బాలయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కల్హేర్ మండలం కృష్ణాపూర్‌లో సర్పంచ్ కృష్ణారెడ్డి జెండాను ఎగరేశారు. కార్యక్రమంలో ఉపతహసీల్దార్ పాష, ఎంపీఓ శ్రీనివాస్, పిహెచ్ఎన్ నిర్మల, మండల హెల్త్ సూపర్వైజర్ సుగుణ, ఎంపీహెచ్ఏ మెయిల్ కంటి వెలుగు డివిజన్ ఇంచార్జ్ జట్ల భాస్కర్, ఉపసర్పంచ్ ఈశ్వర్, ఎంపీటీసీ అంజన్న సాగర్, మాజీ ఎంపీటీ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ రామ్ రెడ్డి పాల్గొన్నారు.

**నవతెలంగాణ-సంగారెడ్డి:** ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం అమల్లోకి వచ్చిన సందర్భంగా గణతంత్ర వేడుకలు మాత్రమే చేసుకుంటున్నాం తప్ప రాజ్యాంగాన్ని పకడ్బందీగా అమలు చేసే పరిస్థితి కనపడట్లేదని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తోందన్నారు. రాజ్యాంగం ప్రకారం విద్య వైద్యం ఉచితంగా ఇవ్వాలన్నారు. ప్రభుత్వాలు విద్యా, వైద్య రంగాన్ని గాలికి వదిలేసి విద్యార్థులకు విద్య దూరం చేసే విధంగా జాతీయ నూతన విద్యా విధానం తీసుకొచ్చిందన్నారు. ఈ విద్యా విధానం అమలు అయితే పేద విద్యార్థులకు విద్యా అందని ద్రాక్షలా మారుతుందన్నారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులను విద్యార్థులు కాపాడుకోవాలంటే విద్యార్థులందరూ ఐక్యమై పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అతి మేల మాణిక్యం, బాలరాజ్, ప్రవీణ్ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు సాక్షి, నాయకులు రవీందర్ నాగరాజు, అనిల్, శ్రీకాంత్, దత్తు తదితరులు పాల్గొన్నారు.






















## కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**నవతెలంగాణ-సంగారెడ్డి**

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా.. రైతుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 'సంయుక్త కిసాన్ మోర్చా' (ఎస్ కేఎం) పిలుపు మేరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో గురువారం రైతులు ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు స్థానిక ఐబి సర్కిల్ నుంచి కొత్త బస్టాండ్ మీదుగా కలెక్టరేట్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రైతులను ఉద్దేశించి తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గొల్లపల్లి జయరాజు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం నల్ల చట్టాలను తెచ్చి దేశంలోని రైతాంగాన్ని వీధిన పడేసేందుకు ప్రయత్నించిందన్నారు. కేంద్రం తెచ్చిన నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా రైతులు సాగించిన పోరాటం ఫలితంగా ఆ నల్ల చట్టాలను వెనక్కు తీసుకుంటున్నామని ప్రధానమంత్రి మోడీ చేతనే ప్రకటించాల్సి వచ్చిందన్నారు. నల్ల చట్టాలను వెనుక్కు తీసుకున్నప్పటికీ దొడ్డి దారిన రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న కేంద్ర ప్రభుత్వం తీరును ఆయన దుయ్యబట్టారు. కెపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మాణిక్యం, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాజయ్య, జిల్లా ఉపాధ్యక్షులు యాదవ రెడ్డి, శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం నరసింహులు, కెపిఎస్ జిల్లా అధ్యక్షులు అశోక్,రైతు సంఘం నాయకులు విటల్, అశోక్,,సురేష్, రాజు రామచందర్, మహేష్, చంద్రయ్య, గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, మహేష్, రత్నయ్య, కృష్ణ పాల్గొన్నారు.

**నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్:** కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకుని సందర్భంలో రైతులకు ఇచ్చిన రాతపూర్వక హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం సిద్దిపేటలో ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం 50 శాతం మద్దతు ధర నిర్ణయించే చట్టం తేవాలన్నారు. రైతు రుణాలను రద్దు చేయడానికి పార్లమెంటులో చట్టం తేవాలని రుణ విమోచన చట్టం తేవాలని విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించాలన్నారు. అంతకుముందు ర్యాలీని వ్యవసాయ మార్కెట్ వద్ద ప్రారంభించి సిద్దిపేట పాత బస్టాండ్ మీదుగా ముస్తాబాద్ చౌరస్తా వరకు నిర్వహించి అక్కడ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చలారపు తిరుపతి రెడ్డి, శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఆముదాల మల్లారెడ్డి, నక్కల యాదవ రెడ్డి, సత్తిరెడ్డి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోపాల స్వామి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాళ్ళబండి శ్రీదర్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అరవింద్, దాసరి ప్రశాంత్, సీఐటీయూ జిల్లా కోశాధికారి జి భాస్కర్, సహాయ కార్యదర్శి చొప్పరి రవి కుమార్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బద్దిపడగా కష్టారెడ్డి, భాస్కర్ రెడ్డి, కనకచారి, రాజవర్ధన్ రెడ్డి, బాల్ రెడ్డి, తడకపల్లి శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.







## కేతకీ ఆలయానికి బంగారం విరాళం



**నవతెలంగాణ-ఝరాసంగం**

దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయానికి రెండు తులాల బంగారాన్ని మండల పరిధిలోని జీర్లపల్లి గ్రామానికి చెందిన వెంకట్ రెడ్డి, నవాజ్ రెడ్డి గురువారం విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు జగదీశ్వర్, సర్పంచ్ అమర్జిత్, ఆలయ పాలక మండలి సభ్యులు ఎంపీ నాగన్న, నాగేశ్వర్ సజ్జన్, శ్రీనివాస్ రెడ్డి, కిషన్, సంజీవ్ కుమార్, అర్చకులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చలో ఢిల్లీ కార్మిక కర్షక సంఘర్ష్ ర్యాలీని జయప్రదం చేయండి

### సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.మల్లికార్జున్



**నవ తెలంగాణ-పటాన్‌చెరు**

ఏప్రిల్ 5న నిర్వహించనున్న చలో ఢిల్లీ కార్మిక కర్షక సంఘర్ష్ ర్యాలీని జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.మల్లికార్జున్ పిలుపునిచ్చారు. పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతం రుద్రారంలోని తోషిబా పరిశ్రమలో తోషిబా ట్రాన్స్ మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఇతర ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 5న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. అనేక పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను, రైతు హక్కులను కాలరాస్తూ మోడీ ప్రభుత్వం నిరంకుశంగా హిట్లర్‌లా వ్యవహరిస్తోందన్నారు. దేశంలోని కార్మికులు, ప్రజలు బాగుండాలంటే మోడీని ఇంటికి సాగనంపడం తప్ప వేరే మార్గం లేదన్నారు. ఈ నెల 18 నుంచి 22వ తేదీ వరకు బెంగుళూరులో జరిగిన సీఐటీయూ జాతీయ మహాసభలలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రపంచ కార్మికవర్గం ముందు ఉన్న సవాళ్లు, అనేక అంశాలపై చర్చ జరిగిందన్నారు. పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతం నుంచి పెద్ద ఎత్తున తరలివెల్లి చలో ఢిల్లీని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో తోషిబా యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహారెడ్డి ప్రధాన కార్యదర్శి అనంతరావు యూనియన్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి ,శ్రీధర్ ,బంగారాజు, తిరుపతి కార్మికులు పాల్గొన్నారు.



## నూతన రైస్‌మిల్ ప్రారంభం



నవ తెలంగాణ-హత్నూర

హత్నూర మండలం బోరపట్ల గ్రామ శివారులో శ్రీరామ రైస్‌మిల్‌ను గురువారం ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత లక్ష్మారెడ్డి, రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డ్ చైర్పర్సన్ దేవేందర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ నూతన వ్యాపార అభివృద్ధి రైతులకు అందుబాటులో ఉంటూ మరింత ముందుకు సాగాలని రైస్ మిల్ యాజమాని, జెడ్పీటీసీ ఆంజనేయులు, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రాథమిక హత్నూర సహకార సంఘం దుర్గా రెడ్డి ఆయా గ్రామాల సర్పంచ్లు టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలకు సర్పంచ్ ప్రకాష్‌చారి చేయూత



నవతెలంగాణ-జిన్నారం

గడ్డపోతారం సర్పంచ్ పులిగిల్ల ప్రకాష్‌చారి కొనసాగిస్తున్న ఆర్థికపరమైన చేయూతపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆడపిల్లలు గౌరవం పొందేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సర్పంచ్ ప్రకాశంచారి అన్నారు. అలీనగర్, గడ్డపోతారం, చెట్లపోతారం, కిష్టయ్యపల్లిలో ఆడపిల్లలు జన్మిస్తే ఆ కుటుంబానికి రూ.10,116 ఆర్థిక సాయం పులిగిల్ల ప్రకాశంచారి కానుకగా అందిస్తామంటూ ప్రకటించారు. ఈ మేరకు 13 మంది బాలికల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10,116 చొప్పున మొత్తం రూ.1,31,508 ఆర్థిక సహాయం పీపీఆర్ కానుకగా గురువారం అందజేశారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ జానా బాయ్,నారా బోయిన శ్రీనివాస్, గ్రామపంచాయతీ సభ్యులు స్థానిక నాయకులు, యువకులు ,తదితరులు పాల్గొన్నారు.












# వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలు



**నవతెలంగాణ-జహీరాబాద్**

జహీరాబాద్ డివిజన్ పరిధిలోని వివిధ మండలాల్లో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జహీరాబాద్‌లోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయం, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కె.మాణిక్‌రావు జాతీయ జెండాను ఎగుర వేశారు. డాబీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలై దేశ ప్రజలకు సమాన హక్కులను కల్పించిన దినమే గణతంత్ర దినోత్సవమని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రమేశ్ బాబు, డీఎస్పీ కార్యాలయం వద్ద డీఎస్పీ శంకర్ రఘు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ స్వామి, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో బస్వరాజ్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సుమతి, ఆర్టీసి బస్టాండ్‌లో డిపో మేనేజర్ గోపికృష్ణ, మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి ఎం. అల్‌బాబు, సీడీసీ కార్యాలయంలో సీడీసీ చైర్మెన్ ఉమాకాంత్ పాటిల్, ఎంవీఐ కార్యాలయంలో ఎంవీఐ జయప్రకాష్ రెడ్డి, ఆర్‌టీఏ చెక్‌పోస్టులో జీవీఎస్‌గౌడ్, కోర్టులో జడ్జి హరిబాబు, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏడీ బిక్షపతి, పంచాయతీరాజ్ కార్యాలయంలో డిప్యూటీ సత్యనారాయణ, ఆర్అండ్‌బీ కార్యాలయంలో డిప్యూటీ ర్సిములు, ప్రభుత్వ ఆస్పత్రిలో సూపరిడేంట్ డా.శేషు, ఎక్సైజ్ కార్యాలయం వద్ద సీఐ అశోక్ కుమార్, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ రాజేశ్వరి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు నర్సిములు, సీపీఐ(ఎం) కార్యాలయంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.రాంచందర్, మాణిక్ ప్రభు పాఠశాలలో పద్మశాలీ సంఘం అధ్యక్షులు గడ్డం జనార్దన్, పాఠశాల ప్రిన్సిపాల్ మరెల్లి వెంకటయ్య, డా.ఆర్ఎల్ఆర్ పాఠశాలలో చైర్మన్ ఆర్.లక్ష్మారెడ్డి, నారాయణ పాఠశాలలో ప్రిన్సిపాల్ శ్రీశైలం, ఆదర్శ విద్యాలయంలో ప్రిన్సిపాల్ అయ్యప్ప రెడ్డి, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్, అల్గోల్ మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రాములు, జమీల్, పస్తాపూర్ గురుకుల బాలికల పాఠశాలలో ప్రిన్సిపాల్ రెచల్, స్రవంతి జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఏ.కృష్ణమాచారి, గాయత్రి జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సంత్ కుమార్, గాంధీ మెమోరియల్ పాఠశాలలో చైర్మన్ గౌతమ్, వెంకటేశ్వర్ పాఠశాలలో ప్రిన్సిపాల్ దశరథ్ రెడ్డి, సెంట్ ఫ్రాన్సెస్ పాఠశాలలో చైర్మన్ సునిల్, ఆయా ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలలు, కళాశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్రా నాయకులు ఎండి. తన్వీర్ , మాజీ మున్సపల్ చైర్మన్‌లు మంకాల్ సుభాశ్ గుప్తా, మురళీ కృష్ణాగౌడ్, అల్లాడి నర్సిములు, అత్మకమిటీ చైర్మన్ పెంటా రెడ్డి, మాజీ చైర్మన్ విజయకుమార్, కెతకి సంగమేశ్వర దేవస్థాన కమిటీ చైర్మెన్ వెంకటేశం, నాయకులు రైల్వెబోర్డు సభ్యులు షేక్ ఫరీద్, నామారవికిరణ్, రాములు యాదవ్, సురేందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, డా.చంద్రశేఖర్, నారాయణరెడ్డి, మాణిక్యమ్మ, రమాదెవి, మంజుల, సరస్వతి రెడ్డి, మంజుల రెడ్డి, శాంతమ్మ ,ఇప్పపల్లి పిఏసిఎస్ సొసైటి చైర్మన్ కిషన్ పవార్, అజ్మత్ పాషా, ఇస్రాయిల్ బాబీ, అనంత నవీన్ కుమార్, మొహ్మద్ గౌస్, మొహ్మద్ జమిల్ తదితరులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-సంగారెడ్డి:** అస్తబల్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. సంఘం సీనియర్ నాయకులు కొమ్ముల శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బాలరాజ్, గోపాల్, కిరణ్ కుమార్, అరుణ్ కుమార్, దుర్గ ప్రసాద్, హనుమంతరావు, సాయికిరణ్, ప్రవీణ్ కుమార్, శ్రీకాంత్ అక్షయ్ బబ్లు, సాయి, సంపత్ విజయ్, వెంకట్, రాజు, నవనీత్ పాల్గొన్నారు.

**నవతెలంగాణ-పటాన్ చెరు:** భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళ్తున్నారని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. గురువారం గణతంత్ర దినోత్సవాన్ని పటాన్‌చెరులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినీ ఇండియాగా పేరుందిన పటాన్‌చెరు నియోజకవర్గంలో అన్ని వర్గాల సంక్షేమమే అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా కార్మికులకు ఆధునిక వైద్యం అందించేందుకు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. త్వరలో ఇందుకు సంబంధించిన పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. పారిశ్రామిక రంగంలో ప్రభుత్వం అనుసరిస్తున్న ఇస్ ఆఫ్ డూయింగ్ విధానం మూలంగా నియోజకవర్గ పరిధిలో కాలుష్య రహిత నూతన పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయని, స్థానికులకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు రూపొందించిన కళారూపాలు అలరించాయి. పరేడ్, సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ చాటిన పాఠశాలలకు ఎమ్మెల్యే సొంత నిధులతో నగదు బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి రూ.20 వేలు, ద్వితీయ బహుమతి రూ.15 వేలు, తృతీయ బహుమతి రూ.పదివేలు అందించారు. ఈ సంవత్సరం మొదటిసారిగా కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రతి పాఠశాలకు రూ.5 వేలు అందజేశారు. కార్యక్రమాల్లో ఎంపీపీ సుష్మ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, పటాన్ చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, తహసిల్దార్ పరమేశం, ఎంపీడీవో బన్సీలాల్, బల్దియా డిప్యూటీ కమిషనర్ బాలయ్య, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, మండల విద్యాధికారి రాథోడ్, భారత రాష్ట్ర సమితి పట్టణ అధ్యక్షులు అఫ్జల్, నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

**నవతెలంగాణ-మనూర్:** మనూర్, నగల్గిద్ద మండల కేంద్రాలతో పాటు అన్ని గ్రామాలలో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలు, గ్రామ పంచాయతీలు, ప్రభుత్వ కార్యాలయాల్లో జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు అధికారులు పాల్గొన్నారు

**నవతెలంగాణ-సంగారెడ్డి:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో అదనపు ఎస్పీ టి.ఉషావిశ్వనాథ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. సిబ్బందితో కలిసి జాతీయగీతాలాపన చేశారు. కార్యక్రమంలో రవీంద్రారెడ్డి డి.యస్.పి. సంగారెడ్డి, యస్. జనార్ధన్ ఎఆర్. డి.యస్.పి., మహేష్ గౌడ్, లాలూ నాయక్ యస్.బి. ఇన్స్పెక్టర్స్, జెలెందర్ రెడ్డి, డి.సి.ఆర్.బి. ఇన్స్పెక్టర్, ఆర్.ఐ. లు కృష్ణ, డానియల్, రామరావ్, యస్.బి., డి.సి.ఆర్.బి. యస్.ఐ. లు, సూపరింటెండెంట్ లుఅశోక్,వెంకటేశం, డి.పి.ఒ ప్రెసిడెంట్ నాగరాజు, జిల్లా పోలీసు సంఘం ప్రెసిడెంట్ దుర్గారెడ్డి పాల్గొన్నారు. సంగారెడ్డి జిల్లా ఆయుధాగారంలో యస్.జనార్ధన్ ఏఆర్‌డీఎస్పీ జాతీయ జండాను ఆవిష్కరించారు. ఆర్.ఐ. లు కృష్ణ, డానియల్, రామరావ్ సిబ్బంది పాల్గొన్నారు.

**నవతెలంగాణ-మునిపల్లి:** గణతంత్ర వేడుకలు మునిపల్లి మండలంలో ఘనంగా జరిగాయి. మండల పరిషత్ కార్యాలయం వద్ద మండల పరిషత్ అధ్యక్షురాలు శైలజ, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ శివకుమార్ మండల విద్యాధికారి కార్యాలయం వద్ద మండల విద్యాధికారి దశరథ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టర్ సంధ్యారాణి, మండలంలోని ఆయా పాఠశాలల వద్ద ఆయా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మీనాక్షి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి అంజనిదేవి తదితరులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-సంగారెడ్డి:** టీజేఏసీ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని నటరాజ్ టాకీస్ వద్ద గల తెలంగాణ దీక్షా స్థల్ వద్ద టీజేఏసీ అధ్యక్షులు, టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వై.అశోక్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో బహుజన నాయకులు మల్లయ్య మార్పు కళా మండలీ స్థాపకులు ఎ న్ ఆర్, టి జే ఎస్ నాయకులు కుమ్మరి సాయిలు, శ్రీధర్ మహేంద్ర, ఆర్ లక్ష్మి, ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి నాయకులు అమిదిపురం మహేష్ కుమార్, శ్రీకాంత్,సాయి వరాల,బండెన గౌడ్ , టి ఎస్ ఎఫ్ నాయకులు వేణు గోపాల్, ఉపాధ్యాయ,ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**నవ తెలంగాణ-హత్నూర:** హత్నూర మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాలు, విద్యా సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ ప్రైవేట్ బ్యాంకులు, వివిధ రాజకీయ పార్టీలు, కార్మిక, రైతు సంఘాల కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీపీ వావిలాల నర్సింలు, తహసీల్దార్ పద్మావతి, ఎంపీడీఓ శారదాదేవి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ దుర్గారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు వ్యవసాయ శాఖ అధికారులు, పోలీసులు, ప్రజా ప్రతినిధులు అంబేద్కర్, మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ లక్ష్మారెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ నరేందర్, ఎంపీ ఓ సువర్ణ, హత్నూర గ్రామ సర్పంచ్ వీరస్వామి గౌడ్ వివిధ శాఖల అధికారులు ఆయా గ్రామాల సర్పంచులు ఎంపిటీసీ సభ్యులు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-జోగిపేట:** జోగిపేటతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా సన్నాంచారు. ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల వద్ద అధికారులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆయా ప్రభుత్వ కార్యాలయాలు, స్వచ్ఛంద సంఘాల వద్ద వేడుకల్లో పాల్గొన్నారు. క్యాంపు కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించారు.

**నవతెలంగాణ-గుమ్మడిదల:** గుమ్మడిదల మండలంలోని అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాలో గణతంత్ర దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-పుల్కల్:** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఉమ్మడి మండల పరిధిలోని అన్ని గ్రామాలలో జాతీయ జెండాను ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయం ముందు డిప్యూటీ తహసీల్దార్ వంశీధర్, ఎంపీడీవో కార్యాలయం ముందు ఎంపీడీవో మధులత, పోలీస్ స్టేషన్ ముందు ఎస్ఐ గణేష్, పీఏసీఎస్ ముందు చైర్మన్ అనంతరావు కులకర్ణి, వ్యవసాయ కార్యాలయం ముందు వ్యవసాయ అధికారి చైతన్య, ఆయా పాఠశాలలు, కళాశాలల ముందు హెచ్ఎంలు, ప్రిన్సిపాల్స్ త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు.

**నవతెలంగాణ-నారాయణఖేడ్:** నారాయణఖేడ్‌తో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో గణతంత్ర వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగరేశారు. జాతీయ జెండా ఆవిష్కరణలో బాబాసాహెబ్ అంబేద్కర్ ఫొటోతో పాటు భారత రాజ్యాంగ గ్రంథం ఉంచాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోటారి నర్సింలు అన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ మండల నాయకులు జి.సంజీవులు, అంబేద్కర్ సేన డివిజన్ అధ్యక్షులు టి.రాజ్ కుమార్, దళిత సీనియర్ నాయకులు బీంసెన, పాఠశాల ప్రిన్సిపాల్ కె.ప్రకాష్, పాఠశాల డైరెక్టర్ కె.గుండాచారి, కరస్పాండెంట్ కె.వెంకటరత్నం పాల్గొన్నారు.

**నవతెలంగాణ - రామచంద్రాపురం:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా రామచంద్రపురం డివిజన్ పరిధిలోని జీహెచ్ఎంసీ కార్యాలయంలో ఎమ్మెల్యే జీఎంఆర్ జాతీయజెండాను ఎగరేశారు. మహాత్మా గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నగేష్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ బాలయ్య మాజీ కార్పొరేటర్ అంజయ్య, మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సర్కిల్ అధ్యక్షులు పరమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు గోవింద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఐలేష్ యాదవ్, ప్రమోద్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జయరాం జాతీయ జెండాను ఎగరవేశారు. రామచంద్రాపురం, భారతి నగర్ డివిజన్లోని పలు ప్రాంతాలలో కార్పొరేటర్లు పుష్ప, సింధు జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని పలు గ్రామాలలో చైర్మన్ లలితా సోమిరెడ్డి మరియు వైస్ చైర్మన్ రాములు గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. రామచంద్రారెడ్డి నగర్ కాలనీలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మ చంద్రశేఖర్ గుప్తా జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు కుమార్ గౌడ్, జగన్నాథ్ రెడ్డి, వాసుదేవ్, రాజిరెడ్డి, మల్లారెడ్డి, మాధవరెడ్డి, తిరుమలగౌడ్, రమేష్, సహదేవ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. మహారత్న కంపెనీలలో ఒకటైన భెల్ కంపెనీ టౌన్షిప్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో గురువారం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వరదరాజన్ జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం టౌన్షిప్ లోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు కవాతు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సిఐఎస్ఎఫ్ సిబ్బంది చేసిన ప్రదర్శన అందర్నీ ఎంతగానో ఆకట్టుకున్నాయి.

**నవ తెలంగాణ-న్యాల్‌కల్:** మండలంలో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్, మండల ప్రజా పరిషత్ కార్యాలయం, ఎంఈఓ, విద్యుత్ కార్యాలయంలో, గంగావర్ చౌరస్తాలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అన్ని గ్రామ పంచాయతీలలో సర్పంచులు, వ్యవసాయ రైతు వేదికలలో, సొసైటీ కేంద్రాలలో, ప్రభుత్వ పాఠశాలలో, చాల్కి ఎక్స్ రోడ్డులో, సంగమేశ్వర పాఠశాలలో, చాల్కి, డప్పూర్, ముంగి, న్యాల్‌కల్, మామిడిగి గ్రామ పంచాయతీలలో మువెన్నెల జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంపీపీ అంజమ్మ, తహసీల్దార్ ఆంటోనీ, ఎంపీడీఓ వెంకట్ రెడ్డి, మారుతీ రాథోడ్, విజయలక్ష్మి, శ్రీనివాస్ జోషి, లావణ్య, సనీల్‌రెడ్డి, సొసైటీ చైర్మన్లు న్యాల్‌కల్ సిద్ది లింగయ్య స్వామి, జగనాథ్‌రెడ్డి, సర్పంచులు జయశ్రీ నిరంజన్‌రెడ్డి, మహిపాల్, కవిత శేఖర్ రెడ్డి, నిర్మల, చంద్రన్న, సుధారాణి, మీనాక్షి, ఖలీల్ పూర్ అంబేద్కర్ సంఘం నాయకులు పూర్ణచందర్, పాండు, నరసింహారెడ్డి, పి వినోద్, గంగావర్ శ్రీనివాస్, రాఘవపూర్ విష్ణువర్ధన్‌రెడ్డి, నాగభూషణం రేజింతల్ పాల్గొన్నారు.

**నవతెలంగాణ-ఐడీఏ బొల్లారం :** బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా పలు చోట్ల జాతీయ పతాకాన్ని మున్సిపాలిటీ చైర్‌పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో కమిషనర్ రాజేందర్ కుమార్, కౌన్సిలర్లు వి.వేణు పాల్ రెడ్డి,బి.సంధ్య జైపాల్ రెడ్డి ,జి. సుజాత మహేందర్ రెడ్డి,పి. సరిత శ్రీకాంత్ రెడ్డి, వి. బీరప్ప యాదవ్, ఎం.సతీష్ ముదిరాజ్ , వి.శ్రీకాంత్ యాదవ్, టి. సాయి కిరణ్ రెడ్డి, డాక్టర్ రాధిక, ఆర్వో శ్రీధర్,ఎన్విరాల్మెంట్ ఇంజనీర్ సాయి కిరణ్ రెడ్డి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ వినోద్ పాల్గొన్నారు. బొల్లారం మున్సిపాలిటీలో బీజేపీ సీనియర్ నేత, ప్రముఖ సంఘ సేవకుడు జాతీయ జెండాను ఆవిష్కరించారు. బొల్లారం మున్సిపాలిటీలో గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మున్సిపాలిటీలోని పాతబస్తీ, ఐడిఏ కాలనీలలో మున్సిపల్ వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్‌కుమార్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-ఝరాసంగం:** మండల పరిధిలోని స్థానిక సబ్ రిజిస్టర్, తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ యాసిన్‌కు 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా సంగారెడ్డి జిల్లా కలెక్టర్ శరత్ గురువారం ప్రశంస పత్రాలను అందజేశారు. ఉత్తమ పత్రాలను అందుకోవడం నాకు ఎంతో గర్వకారణం అని అధికారులు తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. ఝరాసంగం మండల కేంద్రంలోని తహసీల్దార్, పోలీస్ స్టేషన్, విద్యుత్ సబ్‌స్టేషన్, ఎంపీడీవో, ఐకెపి, మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ కళాశాల, తెలంగాణ మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, బీసీ వెల్ఫేర్, ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్‌తో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీ ఆవరణలో గురువారం జాతీయ పతాకాన్ని ఎగరేశారు.

**నవతెలంగాణ-సంగారెడ్డి:** సంగారెడ్డి ఓల్డ్ బస్టాండ్ గంజి మైదానంలోని లారీ అసోసియేషన్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. లారీ అసోసియేషన్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-నారాయణఖేడ్:** నారాయణఖేడ్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులకు పుస్తకాలను బహూకరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-జోగిపేట:** అందోల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం జోగిపేట లైన్స్ క్లబ్ సహకారంతో విద్యార్థులకు నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన వారికి జోగిపేట సీఐ నాగరాజు చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు.

కార్యక్రమంలో రాష్ట్ర మార్కుఫై డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి, పి ఆర్ టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మానయ్య, లైన్స్ క్లబ్ జోన్ చైర్మన్ ఆకుల రాంబాబు, జిల్లా కార్యదర్శులు డాక్టర్ కే అనంతరెడ్డి, పద్మనాభ రెడ్డి, పట్టణ అధ్యక్షులు రామకృష్ణ, కార్యదర్శి సంతోష్, కోశాధికారి రాజు, ప్రధానోపాధ్యాయులు దిలీప్ సింగ్ ఠాగూర్, ఎస్ఎంసి చైర్మన్ దీనబంధం, సభ్యులు ప్రదీప్ గౌడ్, రవి శేఖర్ రెడ్డి, మల్లేష్, సంతు, పి ఈ టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.












## ఎంఆర్ఎఫ్ కార్మికుల హక్కుల సాధన కేపీఎస్‌కే సాధ్యం



నవతెలంగాణ-సదాశివపేట

ఎంఆర్ఎఫ్ కార్మికుల న్యాయమైన హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసి మేనేజ్మెంట్ మెడలు వంచి సాధించేది కేపీఎస్ యూనియన్‌కే దక్కుతుందని, కేపీఎస్ యూనియన్ అధ్యక్షుడు కొత్తగొల్ల చంద్రశేఖర్‌కు కార్మికులంతా సపోర్ట్ చేయాలని సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. గురువారం సదాశివపేటలోని దుర్గ ఫంక్షన్ హాల్‌లో కేపీఎస్ యూనియన్ అధ్యక్షుడు కొత్త గొల్ల చంద్ర శేఖర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీడీపీ తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు ప్రొఫెసర్ తిరునగర్ జ్యోత్స్న మాట్లాడుతూ ఎంఆర్ఎఫ్ కంపెనీ కార్మికులను మోసం చేస్తే చంద్రశేఖర్ సహించే నాయకుడు కాదన్నారు. మేనేజ్మెంట్‌పై ఒత్తిడి తెచ్చి పోరాటాలు చేసి కార్మికులకు న్యాయం చేసే వరకు ఆయన పని చేస్తారన్నారు. కార్మికులకు సరైన అగ్రిమెంట్‌తో పాటు న్యాయం చేయాలంటే వచ్చే కార్మిక యూనియన్ ఎన్నికల్లో కేపీఎస్‌ను గెలిపించాలన్నారు. సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు నిర్మలారెడ్డి మాట్లాడుతూ కార్మికుల పక్షాన కొత్త గర్ల చంద్రశేఖర్ పోరాటం చేస్తున్నారని ఎంఆర్ఎఫ్ కంపెనీలో ఆయనను కార్మికులు పెద్ద ఎత్తున మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో గాయకుడు నేర్నల కిషోర్, టివిటి ప్లాంట్ చెన్నై జనరల్ సెక్రెటరీ ప్రభాకరన్, రెలారెలా గంగా, కెపి ఎస్ నాయకులు మల్లేశం, జనార్దన్, విష్ణు వర్ధన్ రెడ్డి, నారాయణ, శ్రీనివాస్, కృష్ణ, విఠల్ తదితరులు ఉన్నారు.

## బల్ల బ్రదర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం పట్టణంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం బల్ల బ్రదర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు కాట సుధారాణి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, అంజిరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు, బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆశిష్ గౌడ్, పరమేష్, గురుజల శ్రీనివాస్ గౌడ్, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, బల్ల సాయి చరణ్, ఎల్లేశ్, యాదగిరి, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్ జన్మదిన వేడుకలు



నవ తెలంగాణ-హత్నూర

సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్ జన్మదినం వేడుకలను నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయనను పూల మాల శాలువాలతో ఘనంగా సన్మానించారు. కేకు కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పుట్టిన రోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

## ముది మాణిక్యం సొసైటీ సీఈఓకు ఉత్తమ అవార్డు



నవతెలంగాణ-పుల్కల్

పుల్కల్ మండల పరిధిలోని ముదిమాణిక్యం గ్రామంలో ఉన్న ప్రాథమిక సహకార సంఘంలో విధులు నిర్వహిస్తున్న సీఈఓ విద్యా స్వరూప్‌కు గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ శరత్, డీసీవో తుమ్మ ప్రసాద్, జడ్పీ చైర్పర్సన్ మంజుశ్రీ, పీఏసీఎస్ చైర్మన్ దుర్గారెడ్డి చేతుల మీదుగా అవార్డు అందజేశారు.



**సీఈఓకు అవార్డు రావడం అభినందనీయం**

పుల్కల్ మండలంలోని ముదిమాణిక్యం గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో గత కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న సీఈఓ విద్యా స్వరూప్‌కు అవార్డు రావడం సంతోషదాయకమని చైర్మన్ దుర్గారెడ్డి అన్నారు. అవార్డు అందుకున్న సీఈవో విద్యా స్వరూప్‌ను అభినందించారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు రైతులు ప్రజలు పాల్గొన్నారు

## పేదింటి వధువుకు పుస్తె మట్టెలు అందజేసిన గంగాధర్



**నవతెలంగాణ-నర్సాపూర్**

శివంపేట మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన తాపట్ల దుర్గయ్య కూతురు అశ్విని వివాహానికి గురువారం శివంపేట మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన సేవా రత్న అవార్డు గ్రహీత శివంపేట మండలం బీఆర్ఎస్ పార్టీ కోశాధికారి బండారి గంగాధర్ తన వంతు సహాయంగా పుస్తె మట్టెలు అందజేశారు, అదేవిధంగా నర్సాపూర్ మండల పరిధిలోని మాడాపూర్ గ్రామానికి చెందిన ముత్యా పాగా సుజాత సంజీవులు దంపతుల కూతురు అనూష వివాహానికి బండారి గంగాధర్ పుస్తె మెట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బండారి గంగాధర్ యువసేన నాయకులు పెద్దపులి సతీష్, కుమ్మరి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.


# నవతెలంగాణ

3



మెదక్

శుక్రవారం 27 జనవరి 2023


## విద్యార్థులకు ప్యాడ్, బుక్కులు, పెన్నులు, అందజేత



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలం పోలంపల్లి గ్రామంలో 74వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా సింజెంటా సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యజమాన్యం వారు ప్రాథమిక పాఠశాల పిల్లలకు పరీక్ష ప్యాడ్, పెన్నులు, బుక్కులు, గురువారం అందజేశారు. ముఖ్య అతిథిగా సింజెంటా మేనేజర్ సత్తి రెడ్డి, భవానీ, హాజరై పిల్లలకు ప్యాడ్, పెన్నులు, బుక్కులు, అందజేశారు. గత వారం రోజుల క్రితం పాఠశాల విద్యార్థులకు టై, బెల్టులు అందజేశామని, పాఠశాల విద్యార్థులకు ఎటువంటి సహాయం అయినా అందజేయడానికి సిద్ధంగా ఉన్నామని మేనేజర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్ధ రాములు, సూపర్‌వైజర్ బాబుకుమార్, బాల్‌రాజ్, ఎల్లం, శ్యామ్, ఆర్గనైజర్ శ్రీనివాస్, సర్పంచ్ నిర్మలసత్యం, ఉపసర్పంచ్ రమేష్ ,కార్యదర్శి సురేష్,వి ద్యాకమిటీ చైర్మన్లు సురేష్, సుధాకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





















**నవతెలంగాణ-మెదక్ రూరల్**



మెదక్ పట్టణంలోని కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో గురువారం గణతంత్ర ఘనంగా నిర్వహించారు. అదనపు కలెక్టర్ ప్రతి మాసింగ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసులచే గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశంలో రాజ్యాంగం అమలులోనికి వచ్చిన దినమన్నారు. మనం రాసుకున్న రాజ్యాంగాన్ని మనమే అమలు చేసుకుని పరిపాలించే అవకాశం భారత రాజ్యాంగం కల్పించిందన్నారు. అంధత్వ రహిత తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. 19 నుంచి చేపడుతున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో గత ఖరీఫ్‌లో 410 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 91,379 మంది రైతుల నుంచి 3,93,578 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 810 కోట్ల 77 లక్షలు రైతుల ఖాతాలో వేశామన్నారు. ఈ యాసంగిలో 2,43,937 ఎకరాలలో వివిధ పంటలు సాగు అంచనా వేయడం జరిగిందని, పెట్టుబడి సాయంగా రైతు బంధు పథకం క్రింద 2,34,690 మంది రైతులకు 173 కోట్ల 31 లక్షలు అందించామని, అలాగే ప్రధాన మంత్రి కిసాన్ పథకం క్రింద 12వ విడతలో 1,37,151 మందికి 27 కోట్ల 43 లక్షలు అందించామన్నారు. రైతు భీమా క్రింద ఇప్పటి వరకు చనిపోయిన 323 మంది రైతు కుటుంబాలకు 5 లక్షల చొప్పున 16 కోట్ల 15 లక్షలు భీమా సొమ్ము చెల్లించామన్నారు. కొండపోచమ్మ సాగర్ ద్వారా కాళేశ్వరం జలాలను 18,452 ఎకరాలకు అందించుటకు 185 కోట్ల 75 లక్షల వ్యయంతో శంకరంపేట కాలువ నిర్మాణ పనులు చేపట్టామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు 6,693 స్వయం సహాయక సంఘాలకు 413 కోట్ల 32 లక్షల రూపాయల బ్యాంకు లింకేజి అందించామన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద 37 లక్షల 45 వేల పని దినాలు కల్పించి 63 కోట్ల 40 లక్షల రూపాయల కూలి డబ్బులు చెల్లించామని ప్రతిమ సింగ్ తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణతలో జిల్లాను అగ్రస్థానంలో నిలపడానికి 225 పాఠశాల్లో చదువుతున్న10,695 మంది విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రమేష్ జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని అదనపు ఎస్పీ బాలస్వామి, మునిసిపల్ చైర్మన్ చంద్రపాల్, గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు చంద్ర గౌడ్, జిల్లా అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే కార్యాలయంలో**

74 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం మెదక్ ఎమ్మెల్యే కార్యాలయంలో బీఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు యం.గంగాధర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ పట్టణ పార్టీ యం.గంగాధర్ మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల ఫలితంగా బ్రిటీష్ వారి పాలన నుంచి భారతదేశానికి విముక్తి లభించిందన్నారు. ఆ మహానుభావులను ప్రతి ఒక్కరు స్పూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి.జగపతి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు కృష్ణారెడ్డి జయరాజ్, ఆర్కే శ్రీనివాస్, సమియొద్దీన్, కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ ఉమర్ మొహిద్దీన్, నాయకులు రాగి. అశోక్, కృష్ణ గౌడ్, ప్రభు రెడ్డి, సలాం, అరవింద్ గౌడ్, శివరామకృష్ణ, శ్రీకాంత్, పాపయ్య, గౌస్, ముకుందం,గట్టేష్, నర్సింలు, రవి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)**

74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను తూప్రాన్, మనోహరాబాద్ మండలాల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం స్థానిక ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులతో నాయకులు, ప్రజలు ర్యాలీగా తరలివెలుతూ వివిధ కార్యాలయాల వద్ద సంఘ భవనాల వద్ద జాతీయ పతాకాలను ఎగురవేశారు. తూప్రాన్‌లోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో శ్యాంప్రకాష్, డీఎస్పి కార్యాలయంలో డీఎస్పి యాదగిరిరెడ్డి, సహకార సొసైటీ కార్యాలయం వద్ద ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్టారెడ్డి, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జ్ఞానజ్యోతి, మనోహరాబాద్‌లో తహశీల్దార్ భిక్షపతి, సీహెచ్‌సి ఆసుపత్రి వద్ద సుపరెంటెండెంట్ అమర్‌సింగ్, నాగుపల్లి గ్రామపంచాయతీ వద్ద తూప్రాన్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కావేరిగారి భగవాన్‌రెడ్డి, మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్మన్ బొంది రాఘవెందర్‌గౌడ్, విశ్రాంత ఉద్యోగ సంఘం వద్ద విశ్రాంత ఉద్యోగ సంఘం అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్, ఇరిగేషన్ కార్యాలయం వద్ద డీఈ శ్రీకాంత్‌లు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. అదేవిధంగా ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ గడ్డి స్వప్న వెంకటేశ్‌యాదవ్, మనోహరాబాద్ మండలంలో ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ పురం నవనీత రవిముదిరాజ్, మండల కేంద్రంలోని గ్రామపంచాయితీ వద్ద రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రసిడెంట్ చిట్కుల్ మహిపాల్‌రెడ్డి, కాళ్ళకల్‌లో రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్‌ముదిరాజ్, కోనాయిపల్లి పంచాయితీ వద్ద సర్పంచ్ బాషబోయిన ప్రభావతిలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దండుపల్లిలో సర్పంచ్ పంజా లక్ష్మీ, కూచారంలో సర్పంచ్ జక్కిడి నరెందర్‌రెడ్డి (బుల్లెట్ రాజు), పలు ప్రభుత్వ కార్యాలయాలతో పాటు వివిధ సంఘాల వద్ద అధ్యక్షులు త్రివర్ణ జాతీయ పతాకాలను ఎగుర వేశారు. ఈ కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షులు బొల్లంపల్లి బాబుల్‌రెడ్డి, పురం మహేశ్వర్‌ముదిరాజ్, రాష్ట్ర నాయకులు బాషబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్, పంజా భిక్షపతి, అధిక సంఖ్యలో ప్రజలు హజరై జాతీయ పతాకాలను ఎగురవేశారు.

**నవతెలంగాణ-నర్సాపూర్ :** నర్సాపూర్ పట్టణంతో పాటు వివిధ గ్రామాలలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాలతో పాటు విద్యాసంస్థల్లో గురువారం జాతీయ జెండాలను ఎగరవేసి ఘనంగా నిర్వహించారు, నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ఎమ్మెల్యే మదన్ రెడ్డి, నర్సాపూర్ మున్సిప్ కోర్టు ముందు జడ్జి అనిత, ఆర్డీవో కార్యాలయం ముందు ఆర్డీవో కార్యాలయ డీఈవో గ్రేసీ బాయి, నర్సాపూర్ పోలీస్ స్టేషన్లో సిఐ షేక్ లాల్ మదర్, ఎక్సైజ్ కార్యాలయంలో ఎక్సైజ్ సీఐ పద్మ, మున్సిపల్ కార్యాలయం ముందు ఎమ్మెల్యే మదన్ రెడ్డి, తహసీల్దార్ కార్యాలయం ముందు తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో కార్యాలయం ముందు ఎంపీడీవో మార్టిన్ లూథర్, ఫారెస్ట్ కార్యాలయంలో ఎఫ్ఆర్‌వో అంబర్ సింగ్, పిఎసిఎస్ కార్యాలయం ముందు పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, జాతీయ జెండాలను ఎగురవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

**నవతెలంగాణ-చిలిపిచేడ్ :** గణతంత్ర దినోత్సవ పురస్కరించుకుని తహశీల్దార్ కార్యాలయంలో ఇంచార్జి తహశీల్దార్ రాధా భాయి, ఎంపీడీఓ శశిప్రభలు జాతీయ పతాకావిష్కరణ కావించారు. అదేవిధంగా పోలీసు స్టేషన్ ఆవరణలో ఎస్సై మహమ్మద్ గౌస్, జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతం ఆలపించారు. మండలం లోని పలు పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిం చారు. అనంతరం క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. మండల అభివృద్ధికి అందరూ పాటుపడాలని కోరారు.

**నవతెలంగాణ-రేగోడు :** మండల కేంద్రమైన రేగోడుతోపాటు ఆయా గ్రామాల్లో గురువారం ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎదురవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై సత్యనారాయణ, గాంధీ చౌక్ వద్ద సర్పంచ్ నర్సింలు, టీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద టీఆర్ఎస్ పార్టీ రేగోడు గ్రామ అధ్యక్షులు రాచోటి సుభాష్, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ లక్ష్మణ్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో సీతారావమ్మ, మోడల్ పాఠశాల వద్ద ప్రిన్సిపాల్ జయప్రకాష్, రైతు వేదిక వద్ద ఏవో జావిద్, కస్తూర్బా గాంధీ పాఠశాల వద్ద ప్రిన్సిపాల్ స్వయంప్రభ జాతీయ జెండా ఎగరవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.

**నవతెలంగాణ-చేగుంట :** చేగుంట పట్టణ కేంద్రంలో 74వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ మాసుల శ్రీనివాస్, మానవ వనరుల కేంద్రం జెడ్పీటీసీ శ్రీనివాస్, వ్యవసాయ కార్యాలయం వద్ద ఏవో హరి ప్రసాద్ గౌడ్, ఐకెపి కార్యాలయం వద్ద ఏపిఎం లక్ష్మీ నర్సమ్మ, తహసీల్దార్ కార్యాలయం వద్ద పోలీసుల లాంచనాలతో లక్ష్మణ్ బాబు, గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచుల పూర్వ అధ్యక్షులు మంచికట్ల శ్రీనివాస్, చేగుంట సొసైటీ వద్ద వైస్ చైర్మన్ రాములు, ఇబ్రహీంపూర్ సొసైటీ కొండల్ రెడ్డి, రెడ్డిపల్లి సొసైటీ మేకల పరమేష్, మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద ఇన్చార్జి అధికారి ఈశ్వర్, రైతు వేదిక వద్ద వ్యవసాయ విస్తరణ అధికారి శోభ, ప్రైవేటు పాఠశాలలు, వివిధ కార్యాలయాల వద్ద పతాకావిష్కరణ చేశారు.

**నవతెలంగాణ-వెల్దుర్తి :** ఉమ్మడి మాసాయిపేట వెల్దుర్తి మండలాల వ్యాప్తంగా ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం నిర్వహించారు. వెల్దుర్తి గ్రామపంచాయతీ వద్ద స్థానిక సర్పంచి అమృత భాగ్యలక్ష్మి మాసాయిపేట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, తహసిల్దార్ కార్యాలయాల వద్ద తహసీల్దార్ సురేష్ కుమార్, మాలతి ఆయా గ్రామ పంచాయతీల వద్ద సర్పంచులు, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై మధుసూదన్ గౌడ్, పిఎసిఎస్ వద్ద అనంతరెడ్డి, పీహెచ్సీ వద్ద డాక్టర్ శిరీష, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాలు కార్యాలయాల వద్ద ప్రజాప్రతినిధులు, అధికారులు జాతీయ జెండా ఎగరవేసి గీతాలాపన చేశారు. అనంతరం వారం రోజుల పాటు నిర్వహించిన ఆట పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధాన చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు చదువుతోపాటు దేశభక్తి ప్రతి ఒక్కరికి ఉండాలని సూచించారు

**నవతెలంగాణ-పెద్దశంకరంపేట:** పెద్దశంకరంపేట మండలంలో గురువారం గణతంత్రదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెద్దశంకరంపేట బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మురళీపంతులు జాతీయ జెండాను ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డితో కలిసి ఎగురు వేశారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ చరన్ సింగ్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో రఫికున్నిసా, పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ సత్యనారాయణ, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ బాలరాజ్ ఆయాగ్రామాలలో గ్రామ పంచాయతీలలో జాతీయ జెండాలను ఎగురవేశారు.

**నవతెలంగాణ-హవెలిఘనపూర్ :** భారత స్వాతంత్ర గణతంత్ర 74వ దినోత్సవం మండలంలో ఘనంగా నిర్వహించారు. గురువారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం, మండల ప్రజా పరిషత్ కార్యాలయం, అగ్రికల్చర్ ఆఫీస్, అన్ని గ్రామ పంచాయతీల కార్యాలయం ముందు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయా కుల సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా భారత రాజ్యాంగ అమల్లోకి వచ్చిన సందర్భంగా జాతిపిత గాంధీ జీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలవేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. హవేలీ ఘన పూర్ ఎంపీపీ శేరి నారాయణరెడ్డి, తహసిల్దార్ నవీన్ కుమార్, ఎంపీడీవో శ్రీరామ్, ఎస్సై శేఖర్, మండల వ్యవసాయ అధికారి నాగ మాధురి, మండల సర్వే రమేష్, ఆర్ ఐ మహేష్, టిఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు మేకల సాయిలు, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నిజాంపేటలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**నవతెలంగాణ-నిజాంపేట**

మండల పరిధిలోని గ్రామాలలో మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పోలీస్ స్టేషన్లో ఎస్సై శ్రీనివాస్ రెడ్డి జెండాను ఎగురవేయగా తహసీల్దార్ కార్యాల యంలో డిప్యూటీ తహసిల్దార్ గంగా ప్రసాద్, ఎంపీపీ కార్యాలయంలో దేశెట్టి సిద్ధ రాములు, గ్రామపంచాయతీలో సర్పంచ్ అనూష లక్ష్మీనరసింహులు, మహిళా సమాఖ్య భవనంలో ఏపిఎం వెంకటస్వామి, రైతు వేదికలో ఏఈఓ శ్రీలత, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ పి.బాపురెడ్డి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల లేసిన సంఘం అధ్యక్షుడు టంకరి లక్ష్మణ్, జెడ్‌పీహెచ్ఎస్ హై స్కూల్, ప్రాథమిక పాఠశాలలో, హెడ్మాస్టర్లు, మదరస ఉర్దూ హాస్టల్ యందు హెడ్మాస్టర్ జనాబు, జెండాను ఎగరవేశారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు మాట్లాడుతూ నిజాంపేట మండల ప్రజలకు అధికారులకు అనాధికారులకు 74వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీరామాలయ అభివృద్ధికి కృషి

**నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి**



**నవతెలంగాణ-పెద్దశంకరంపేట**

మండల కేంద్రమైన పెద్దశంకరంపేటలోని పురాతనమైన చారిత్రాత్మకమైన శ్రీ రామాలయం అభివృద్ధికి కృషి చేస్తానని నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహరెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం పెద్దశంకరంపేట పట్టణంలోని వసంత పంచమి పురస్కరించుకొని తోగుట పీఠాధిపతి శ్రీశ్రీ మాధవనంద సరస్వతి స్వామి సూచనలు మేరకు రామాలయం పునర్నిర్మాణ భూమిపూజ కార్యక్రమానికి వేద బ్రాహ్మణ పండితులు, ఆలయ కమిటీ సభ్యులు పూర్ణ కుంభం, మేళ వాయిద్యాలతో స్వాగతం పలికారు. వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్ఛరణల మధ్య భూమిపూజ చేసిన అనంతరం రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వపరంగా సీజీఎస్ పథకం ద్వారా రామాలయం అభివృద్ధికి నిధులను మంజూరు చేసేందుకు కృషి చేస్తానన్నారు. పేట గ్రామ ప్రజలు , ఆలయ కమిటీ అధ్యక్షులు గుజ్జరీ కనకరాజు నిర్మాణానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. హిందూదర్మ పరిరక్షణ కోసం పురాతన ఆలయాన్ని తొలగించి పెద్దశంకరంపేటలో నూతన రామాలయ నిర్మాణం చేపట్టడం అభినందనీయమన్నారు. ఆలయ కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, సర్పంచ్ అలుగుల సత్యనారాయణ ఆలయ కమిటీ అధ్యక్షులు గుజ్జరి కనకరాజు, కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ మాజీ విగ్రహం శ్రీనివాస్ గౌడ్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మురళి పంతులు కందుకూరి రవీందర్ వేణుగోపాల్ గౌడ్ సుభాష్ గౌడ్ మంకాళి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వైష్ణవి పైప్స్ ఇండస్ట్రీస్ వద్ద ధర్నా



**నవతెలంగాణ-వెల్దుర్తి.**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా జాతీయ సెలవు దినం అయినప్పటికీ మాసాయిపేట మండల కేంద్రంలోని శ్రీ వైష్ణవి పైప్స్ ఇండస్ట్రీస్‌లో కార్మికులతో 26 జనవరి గురువారం పని చేయిస్తున్నారన్న విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ దళిత సంఘాల నాయకులు గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు అక్కడికి చేరుకొని కార్మికులతో కలిసి గేటు వద్ద ధర్నా నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక తహసీల్దార్ మాలతి సంఘటన స్థలం చేరుకొని వైష్ణవి పైప్స్ ఇండస్ట్రీస్ యజమానిలపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు దీంతో ఆందోళన విరమించారు ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మాసాయిపేట యాదగిరి మాదిగ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. స్థానిక సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ సిద్ధిరాములు గౌడ్ లతో పాటు వివిధ పార్టీల నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్ర స్వామి గుడి రమేష్ డప్పు మహేష్ ఎర్ర దశరథ, పిఎసిఎస్ డైరెక్టర్ ఉదండపురం నర్సింలు, ఉపసర్పంచ్ నాగరాజు, సాయికుమార్, బాలేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతీ శిశుమందిరంలో అక్షరాభ్యాసం



**నవతెలంగాణ-పెద్దశంకరంపేట**

వసంతపంచమిని పురస్కరించుకొని పెద్దశంకరంపేట శ్రీ సరస్వతీ శిశు మందిరంలో నిర్వహించిన సామూహిక అక్షరాబ్యాస కార్యక్రమంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి చిన్నారులతో అక్షరాబ్యాసం చేయించారు. గురువారం శిశుమందిరంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం చిన్నారులకు పలకలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలను శిశుమందిరాలు కాపాడుతున్నాయన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మురళీపంతులు, కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ విగ్రాం శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ సత్యనారాయణ, పాఠశాల కమిటీ అధ్యక్షులు దాదిగారి గంగాధర్, ప్రధానాచార్యులు వీరప్ప, నాయకులు వేణుగోపాల్, సుభాన్‌గౌడ్ తదితరులున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**నవతెలంగాణ-పాపన్నపేట**

రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని బాచారంలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్ఐ విజయ్ కుమార్ కథనం ప్రకారం గ్రామానికి చెందిన కర్రెల అంజయ్య (24) వ్యవసాయం చేసుకుంటున్నాడు. బుధవారం సాయంత్రం సమయంలో బంధువు సుధాకర్‌తో కలిసి ఓ పని నిమిత్తం చిత్రియాల ఎక్స్ రోడ్డుకు వెళ్లారు. తిరుగు ప్రయాణంలో ఇద్దరు కల్లు (మద్యం) సేవించి ఇంటికి ప్రయాణమయ్యారు. ఈ క్రమంలో చిత్రియాల తండా వద్దకు రాగానే వాహనం అదుపు తప్పి కిందపడ్డారు. దీంతో అంజయ్య తల, శరీరానికి తీవ్ర గాయాలయ్యాయి. సుధాకర్‌కు స్వల్పగాయాలయ్యాయి. ఇద్దరు మత్తులో ఉండడంతో పాటు వాహనం స్టార్ట్ కాక పోవడంతో అవే గాయాలతో నడుచుకుంటూ ఎవరి ఇంటికి వారు చేరుకున్నారు. తీవ్ర రక్త స్రావమైన అంజయ్య ఇంటి తలుపు ముందు పడుకొని చనిపోయాడు. పంచనామా నిమిత్తం మృత దేహన్ని మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతుడి తండ్రి ఆశయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

## హాత్ సే హాత్ జోడో యాత్రను విజయవంతం చేయాలి

**టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, రాష్ట్ర నాయకులు ఆంజనేయులు గౌడ్**



**నవతెలంగాణ-నర్సాపూర్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను గ్రామాలలోని గడపగడపకు వెళ్లి ప్రజలకు వివరిస్తామని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, టీపీసీసీ రాష్ట్ర నాయకులు ఆంజనేయులు గౌడ్, సోమన్నగారి రవీందర్ రెడ్డిలు పేర్కొన్నారు, గురువారం వారు నర్సాపూర్‌లో గణతంత్ర దినోత్సవంలో పాల్గొని జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం ఎంపీపీ క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశ సమైక్యత కోసం కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు చేపడుతున్న భారత్ జోడోయాత్రకు కొనసాగింపుగా హాత్ సే హాత్ జూడో యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించి క్షేత్రస్థాయిలో ప్రచారం చేయాలని ఏఐసీసీ పీసీసీ ఇచ్చిన ఆదేశాల మేరకు నర్సాపూర్‌లో ఈ సమావేశం నిర్వహించామని తెలిపారు, దేశ సమైక్యత సమగ్రత కోసం ప్రజాస్వామ్యంపై జరుగుతున్న దాడికి వ్యతిరేకంగా రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్రో 3500 కిలోమీటర్లు సాగిందన్నారు, దేశంలోని ప్రతి పౌరుడికి రాహుల్ గాంధీ సందేశం చేయాలన్న ఉద్దేశంతో హాత్ సే హాత్ జూడో యాత్రను చేపడుతున్నట్లు తెలిపారు, ఈ యాత్రను ఫిబ్రవరి 6వ తేదీ నుంచి ప్రారంభమవుతుందన్నారు. ఈ యాత్ర 60 రోజులపాటు కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కంకణ బద్ధులై విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేశం ,శ్రీనివాసరావు, సుదర్శన్ గౌడ్, నాయకులు పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,, నాయకులు హకీమ్, రిజ్వాన్, సురేష్ నాయక్, రాధాకృష్ణ గౌడ్ ,,శ్రీశైలం యాదవ్ ,ఎద్దు మల్లేష్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి,, రషీద్ పాల్గొన్నారు.

## అదనపు భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**నవతెలంగాణ చిన్న శంకంపేట**

పీఏసీఎస్ అదనపు భవనాన్ని మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ప్రారంభించారు. మండలంలోని మడూర్ వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రూ.8.75 లక్షల వ్యయంతో నిర్మించిన పీఏసీఎస్ అదనపు భవనాన్ని గురువారం ఎమ్మెల్యే ప్రారంభించారు. జెడ్పీటీసీ పట్లోరి మాధవి రాజు, స్థానిక సర్పంచ్ నరసమ్మ, ఎంపీటీసీ విజయలక్ష్మి స్వామి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి, శంకరంపేట, జంగారాయి, చందంపేట, పిఎసిఎస్ చైర్మన్లు, అంజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ, అయా గ్రామాల సర్పంచులు పూలపల్లి యాదగిరి, రమేష్ నాయక్, మడూర్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ యాదగిరి, డైరెక్టర్లు సిద్ధరాములు, విట్టల్ నాయక్, చంద్రం నాయక్, సీఈవో కృష్ణ, సొసైటీ అసిస్టెంట్ తేజ, అటెండర్ కిషన్. పాల్గొన్నారు.

## వధువుకు పుస్తె, మట్టెలు అందజేసిన ఎంపీపీ



నవతెలంగాణ-చేగుంట

చేగుంట పట్టణానికి చెందిన నిరుపేద కుటుంబీకుడైన కర్రె విజయ వెంకటేష్‌ల కూతురు కార్తిక వివాహానికి పుస్తె, మట్టెలు ఎంపీపీ మోసం శ్రీనివాస్ గురువారం శుభమస్తు ఫంక్షన్ హాల్‌లో నేరుగా అందజేశారు. అనంతరం వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రెడ్డిపల్లి సొసైటీ చైర్మన్ మేకల పరమేష్, స్వామి, విజయ్ కుమార్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య ఉప కేంద్రానికి ఎమ్మెల్యే శంకుస్థాపన



**నవతెలంగాణ-చిన్న శంకరంపేట**

మండల పరిధిలోని మడూర్ గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రాన్ని మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. గురువారం జడ్పీ హెచ్ ఎస్ పాఠశాల ఆవరణలో గల ఖాళీ స్థలంలో రూ.20 లక్షల వ్యయంతో ఆరోగ్య ఉప కేంద్రానికి భూమి పూజ చేశారు. అనంతరం గణతంత్ర వేడుకల సందర్భంగా ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థి విద్యార్థునులకు బహుమతులను అందజేశారు. విద్యార్థునులతో సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని నృత్యం చేశారు.

## ఆడపిల్లలకు వరం సుకన్య సమృద్ధి యోజన పథకం

**నవతెలంగాణ-పెద్దశంకరంపేట :** సుకన్య సమృద్ధి యోజన పథకం ఆడపిల్లలకు వరం లాంటిదని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. గురువారం పెద్దశంకరంపేటలో సుకన్య యోజన పథకం కింద 80 మంది లబ్దిదారులకు పాసుపుస్తకాలను అందజేశారు. ఆడపిల్లలకు 15 సంవత్సరాల వరకు పోస్టాఫీస్లో నగదు డబ్బులను జమ చేస్తే అమ్మాయి వివాహ సమాయానికి 21 సంవత్సరాలు నిండిన తర్వాత కట్టిన నగదుకు మూడింతల ఆదాయం లభిస్తుందన్నారు. మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు. మురళీపంతులు ఇప్పటి వరకు రూ. 50 వేల వరకు నగదును తన స్వంత డబ్బులను అందజేసి నూతన ఖాతాదారులను చేర్పించడం అభినందనీయమన్నారు. ఎంపీపీ అంగం శ్రీనివాస్, సర్పంచ్ సత్యనారాయణ, కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ శ్రీనివాస్, నాయకులు గోపాల్డ్, సుభాష్, పోస్టాఫీస్ సిబ్బంది. మాణయ్య, రవివర్మ, తదితరులున్నారు.



## పౌరాణిక ఇతిహాసాలతో పాటు రాజ్యాంగంపై అవగాహన కలిగి ఉండాలి

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి రఘురాం**

నవ తెలంగాణ-సిద్దిపేట



చిన్నారులు పౌరాణిక ఇతిహాసాలతో పాటు, రాజ్యాంగంపై, తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్ డాక్టర్ రఘురాం అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా కోర్టు ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు సాంస్కృతిక, బాలల హక్కుల పరిరక్షణ అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి , గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా విద్యార్థులకు రాజ్యాంగంపైన, వారి హక్కులపైన అవగాహన కల్పిస్తూ చైతన్య పరుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జిల్లా జడ్జి భవాని, లీగల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి స్వాతి రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, కార్యదర్శి సత్యనారాయణ, సీనియర్ న్యాయవాదులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమంలో ఐవిఎఫ్

నవతెలంగాణ-గజ్వేల్



పలు సేవా కార్యక్రమంలో ఐవిఎఫ్ ముందుంటుందని ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు నేతి చిన్న సంతోష్ కుమార్ అన్నారు. గురువారం గణతంత్ర దినోత్సవ కార్యక్రమం సందర్భంగా మున్సిపల్ పరిధిలోని సంగాపూర్ లో ఉన్న మదర్ తెరిసా పాఠశాలలో ఆయన పాల్గొని మాట్లాడారు. మదర్స్ పాఠశాల చైర్మన్ హైదర్ పటేల్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అని చెప్పారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ఆపదలో ఐవిఎఫ్, ఎఫ్ఎఫ్యు స్వచ్ఛంద సంస్థలు ముందుంటాయన్నారు. మంచి కార్యక్రమాలు నిర్వహించేందుకు యువత ముందుకు రావాలని ఆయన సూచించారు. ఇటీవల రక్తదానం అవసరం ఉండగా ఆల్ మదర్ సభ్యులు అమీర్ ఖాన్, షకీల్, ముజాబ్ పలు సంఘటనలు స్పందించి రక్తదానం చేశారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎఫ్యూ అధ్యక్షులు విష్ణు, మున్సిపల్ పరిధిలోని 18 వ వార్డు అధ్యక్షులు శ్రీనివాస్, 16 వార్డు అధ్యక్షులు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా























నవతెలంగాణ-మర్కుక్

74 గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో ప్రవీణ్, తహశీల్దారు కార్యాలయం వద్ద తహశీల్దారు భాగ్యరేఖ, పోలీసు స్టేషన్ వద్ద ఎస్ఐ హరీశ్, వ్యవసాయ కార్యాలయం వద్ద ఎవో నాగేందర్ రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద డా.శశి శ్రీ, పశువైద్యశాల వద్ద డా.రమేష్, గ్రామ పంచాయతీల వద్ద సర్పంచులు, యువజన సంఘాల నాయకులు, వివిధ పార్టీ నాయకులు జాతీయ జెండాలను ఎగరవేశారు. జెండా పండుగ కార్యక్రమానికి మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రామచంద్రం యాదవ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డి, వివిధ గ్రామాల ఎంపీటీసీలు కృష్ణ యాదవ్, గోలి నరేందర్, యువజన సంఘాల నాయకులు, తదితరులున్నారు.

**నవతెలంగాణ-సిద్దిపేట :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు లాల్ కమాన్ పైన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పురపాలక సంఘం కార్యాలయంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, కమీషనర్ రవీందర్, కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా పరిషత్‌లో ..**

పట్టణంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్ పర్సన్ రోజా శర్మ, వివిధ మండలాల జెడ్పీటీసీలు, ఎంపీపీలు, సీఈఓ రమేష్, జెడ్పి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-బెజ్జంకి :** జన గణ మన అధినాయకా జయహే!భారత భాగ్యవిధాత! గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ గీతం మండలంలో ప్రతినోట మారుమోగింది. మండలంలోని అయా గ్రామాల్లో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యలయాల్లో అధికారులు, విద్యాలయాల్లో ప్రధానోపాధ్యాయులు,జాతీయ జెండాను ఎగురవేశారు. గుగ్గీల్లలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్ వీ సుభాష్ జాతీయ జెండాను ఎగురవేశారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, అయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ అనుబంధ కమిటీల నాయకులు,అయా గ్రామాల ప్రజలు వేడుకల్లో పాల్గొన్నారు.

**ప్రజాసంఘాల ఆధ్వర్యంలో..**

మండల కేంద్రంలో ప్రజా సంఘాల అధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఏఐఏవైఎస్ మండలాధ్యక్షుడు దీటీ బాలనర్స్ జాతీయ జెండాను ఎగురవేశారు. టీఏవైఎస్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మన్, జిల్లాధ్యక్షుడు బోనగిరి శ్రీనివాస్, జిల్లాధికార ప్రతినిధి దేవాదాస్, టీఏవైఎస్ మండలాధ్యక్షుడు పర్శరాం తదితరులు పాల్గొన్నారు.

**అమృత్ సరోవర్ పథకంలో చీలాపూర్,నర్సింహుల పల్లి**

అజాద్ కా అమృత్ మహోత్సవం సందర్భంగా మండల పరిధిలోని నర్సింహుల పల్లి,చీలాపూర్ గ్రామాల ఊర చేరువులు అమృత్ సరోవర్ పథకంలో ఎంపికయ్యాయి. గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్వాతంత్ర్య సమరయోదుడు కొప్పురపు నారాయణ రెడ్డితో సర్పంచ్ రాగుల మొండయ్య జాతీయ జెండాను ఎగురవేయించారు. పలువురు గ్రామస్తులు సర్పంచును అభినంధించారు.

**నవ తెలంగాణ-దుబ్బాక :** దుబ్బాక పురపాలిక కేంద్రంలోని ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ (ఐసిడిఎస్) కార్యాలయంలో సీడీపీఓ చంద్రకళ జాతీయ జెండాను ఆవిష్కరించారు. జిల్లా కోఆర్డినేటర్ వెంకట ప్రసాద్ సూపర్వైజర్లు అంతుల్, గిరిజా, రేణుక, స్వరూప, రాజేశ్వరి, సిబ్బంది జనార్ధన్, శాంసన్, డిఇఓలు సురేష్, సుధారాణి పాల్గొన్నారు.

**నవతెలంగాణ- గజ్వేల్**

డా.బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన చారిత్రాత్మకమైన గురువారం 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ గజ్వెల్ ఆధ్వర్యంలో గజ్వేల్ మున్సిపల్ పరిధిలో మల్లన్న సాగర్ నిర్వాసితుల కాలనీలో ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగంలో పొందుపరచబడిన హక్కులు, రాజ్యాంగం గొప్పతనం వివరించారు. రాజ్యాంగ రచనలో అంబేద్కర్ కృషి, ఆధిపత్య వర్గాల నాయకులు చేసిన కుట్రల గురించి ప్రస్తుతం రాజ్యాంగం ఏ విధంగా ప్రమాదంలో ఉందని జిల్లా సంఘటన మంత్రి బాగానొల్ల రామచంద్రం, నియోజకవర్గ ఇంచార్జి కొండనొల్ల నరేష్ , నియోజకవర్గ ఉపాధ్యక్షులు గుర్రం ఎల్లం ప్రధాన కార్యదర్శి మొండి కరుణాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వెల్ పట్టణ అధ్యక్షులు కోట మహేందర్ పల్లెపహాడ్ సెక్టర్ అధ్యక్షులు గూడూరి ప్రవీణ్ కుమార్, సోషల్ మీడియా కన్వీనర్ నరేష్ ఇతర నాయకులు సురేష, బద్దయ్య శ్రీశైలం, అనిల్, నాగరాజు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

**అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో..**

74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గజ్వేల్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ఘనంగా అంబేద్కర్ కి పూలదండ వేసి మువన్నెల జాతీయ జెండాని ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు అటుకూరి రాములు, ప్రధాన కార్యదర్శి కిష్టయ్య, బొల్లారం ఎల్లయ్య నాగయ్య, బాల నరసయ్య, మాల మహానాడు జాతీయ నాయకులు తుమ్మ శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ చిప్పల యాదగిరి, ఎమ్మార్పీఎస్ మాజీ రాష్ట్ర నాయకులు మైసరాములు మాదిగా, మాల మానాడు రాష్ట్ర నాయకులు నిరుడు స్వామి మన్నె కృపానందం అంబేద్కర్ సంఘం నాయకులు కార్మికులు ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

**నవతెలంగాణ-వర్గల్**

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్యాలలయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే మండల కేంద్రంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయం, ఎంపిడిఓ కార్యాలయం, పలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద జెండావిష్కరణ చేశారు. పలు గ్రామాల్లో పాఠశాలలో చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామస్తులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-ములుగు :** ములుగు మండలం కేంద్రంలో పీఏసీఎస్‌లో చైర్మన్ బట్టు అంజిరెడ్డి 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో ప్రవీణ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డులో చైర్మన్ జాంగిర్, మహిళ సమాఖ్యలో ఏపీఎం శైలజ రైతు వేదిక వద్ద ఏపీడిలు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. వారు మాట్లాడుతూ మనకు స్వాతంత్రం వచ్చి 74 సంవత్సరాలు అయిందని వారు గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ లావణ్య అంజన్ గౌడ , జెడ్పిటిసి జయమ్మ అర్జున్ గౌడ్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ కుక్కల నరేష్ గౌడ్, వైస్ ఎంపీపీ దేవేందర్ రెడ్డి, వంటిమామిడి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోడూరు భూపాల్ రెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు నరసింహారెడ్డి, ఎంపీటీసీలు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆధ్వర్యంలో..**

ములుగు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద అధ్యక్షులు శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం రావడానికి గాంధీజీ ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

**మామిదాల గ్రామంలో..**

ములుగు మండల పరిధిలోని మామిడాల గ్రామంలో సర్పంచ్ నాగరాణి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించి గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు వార్డు మెంబర్లు జడ్పిహెచ్ఎస్ హెడ్మాస్టర్ వెంకటేష్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

**నవతెలంగాణ-వర్గల్ :** 74 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్యాలలయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే మండల కేంద్రంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయం, ఎంపిడిఓ కార్యాలయం, పలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద జెండాఆవిష్కరణ చేశారు. పలు గ్రామాల్లో పాఠశాలలో చిన్నారులు సాంస్కృతిక కార్య క్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచు లు, ఎంపీటీసీలు, గ్రామస్తు లు, అధికారు లు పాల్గొన్నారు.



**నవతెలంగాణ-నంగునూరు :** 74 వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని గురువారం నంగునూరు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ చౌడుచెర్ల మమత జయపాల్ రెడ్డి, వెటర్నరీ వద్ద డాక్టర్ వేణుగోపాల్, గాంధీ విగ్రహం వద్ద ఎంపీటీసీ కోల సునీత మహేందర్ గౌడ్, అంబేద్కర్ విగ్రహం, ఉన్నత పాఠశాల, ఎంఆర్సీ వద్ద మండల విద్యాధికారి తగిరెడ్డి దేశీరెడ్డి, గ్రంథాలయం వద్ద లైబ్రేరియన్ ఉమాపతి, సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టర్ దీపక్, సొసైటీ కార్యాలయం ఎదుట సొసైటీ చైర్మన్ కోల రమేష్ గౌడ్, ఆటో యూనియన్ వద్ద రాజగోపాల్ పేట ఏఎస్ఐ నితిన్ పవర్, ఐకెపి ముందు ఏపిఎం అంజనేయులు, ఎంపీడీవో కార్యాలయం ముందు ఇంచార్జి ఎంపీడీవో వేణుగోపాల్, తహశీల్దార్ కార్యాలయం ఎదుట తహశీల్దార్ దిలీప్ నాయక్, రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ డి.మహిపాల్ రెడ్డి, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ కిషన్, పార్టీ కార్యాలయాల వద్ద ఆయా పార్టీల అధ్యక్షులు, వివిధ గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జాప అరుణాదేవి, శ్రీకాంత్ రెడ్డి, కిష్టారెడ్డి, గోవిందారం రవి,సంపత్ పాల్గొన్నారు.

## కామ్రేడ్ కొంగరి నారాయణ ఆశయ సాధనకై ఏకం కావాలి

**మాజీ జెడ్పీటీసీ దాసరి కళావతి**

నవతెలంగాణ-చేర్యాల



కామ్రేడ్ కొంగరి నారాయణ నాడు న్యాయం, పేద ప్రజల అభ్యున్నతి, సమ సమాజ స్థాపన కోసం నాటి దొరల జమీందారుల ఆగడాలకు వ్యతిరేకంగా, దున్నేవానికే భూమి కావాలని, వెట్టి చాకిరి విముక్తి జరగాలని, కుల మతాలకతీతంగా ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని పోరాడిన కామ్రేడ్ కొంగరి నారాయణ ఆశయ సాధన కోసం మనమంతా ఐక్యమై సమ సమాజ నిర్మాణంలో ఏకం కావాలని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు, మాజీ జెడ్పీటీసీ దాసరి కళావతి కోరారు. మండల పరిధిలోని ముస్త్యాల గ్రామంలో గురువారం కొంగరి నారాయణ స్మారక విజ్ఞాన సేవా సంఘం అధ్యక్షులు కొంగరి వెంకట మావో అధ్యక్షతన కామ్రేడ్ కొంగరి నారాయణ 16 వ వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా కళావతి మాట్లాడుతూ నేటి ప్రభుత్వాలు ప్రజలపై మోపుతున్న భారాలకు వ్యతిరేకంగా, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించ కుండా కార్పొరేట్లకు, పెద్ద పెద్ద కోటీశ్వరులకు దేశ సంపదను ప్రభుత్వం అప్పనంగా అప్పగిస్తుందని విమర్శించారు. నాడు కామ్రేడ్ కొంగరి నారాయణలాంటి స్వాతంత్ర సమరయోధులు బ్రిటిష్ పరాయి పాలనకు వ్యతిరేకంగా పోరాడి తెచ్చిన స్వాతంత్ర్యానికి గుర్తింపు లేకుండా ఈ ప్రభుత్వాలు చేస్తున్నాయని మండిపడ్డారు. దేశ సంపదను ప్రజలకు చెందకుండా ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే విధానంపై కామ్రేడ్ కొంగరి నారాయణ స్ఫూర్తితో కుల, మతాల, ప్రాంతీయ భేదాలకతీతంగా ప్రజలంతా ఏకం కావలసిన అవసరం ఉందన్నారు. నారాయణలాంటి ఎందరో మహనీయుల త్యాగమూర్తుల త్యాగఫలాలను మనం అనుభవిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు చెరుకు నాగేశ్వర్, కొంగరి వెంకటస్వామి, వార్డు సభ్యులు కుందారం విప్లవ కుమారి, మరుమాముల కిషన్, పెద్దింటి నరేష్, పీఏసీఎస్ డైరెక్టర్ బైకన కమలాకర్, కామ్రేడ్ కొంగరి నారాయణ స్మారక విజ్ఞాన సేవా సంఘం ట్రస్ట్ కార్యదర్శి మేడిపల్లి చందు,కోశాధికారి ఎండి. అజాజ్, సభ్యులు డాక్టర్ అర్కాల సూర్యనారాయణ, రేపాక వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి రేపాక కుమార్, గుండ్ర రవీందర్, గ్రామ ప్రముఖులు కేశిరెడ్డి జయపాల్ రెడ్డి, ముత్యం రెడ్డి, బొలుగం యాదగిరి, కేసిరెడ్డి బాల్ రెడ్డి, ఎనిషెట్టి కిష్టయ్య, కుందారం అంబదాస్, మైసంపల్లి నాగరాజు, బైకన శ్రీనివాస్, సింహ రవి, ఇరి లింగం, చంద్ర మజుందార్, గోగురు చంద్రకళ, వరలక్ష్మి, గొర్రె శ్రీనివాస్, ఎండి కరీం, బోయిని మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## బాట లక్ష్మీ నరసింహస్వామి శాంతి కళ్యాణ మహోత్సవం

నవతెలంగాణ-మర్కుక్



మండల పరిధిలోని గణేష్ పల్లి గ్రామంలో గక బాట లక్ష్మీనరసింహ స్వామి శాంతి కల్యాణ మహోత్సవము శుక్రవారం నుంచి 29 వరకు మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు మోహన్ పంతులు తెలిపారు. శుక్రవారం 'నవతెలంగాణ'తో మాట్లాడుతూ గురువారం, పంచామృత అభిషేకం, గణపతి పూజ, పుణ్య వచనము, అంకురార్పణ, ధ్వజారోహణ, అగ్ని ప్రతిష్ట, మూల మంత్ర హవనం, హారతి మంత్ర పుష్పం, తీర్ధ ప్రసాద వితరణ, శనివారం సుప్రభాతసేవ, స్వామివారికి అభిషేకం, ఊల మంత్ర హవనము, క్షేత్ర బలి పూర్ణాహుతి, అవబృదము, ఉ,, 11 గం,,లకు లక్ష్మీ నరసింహస్వామి శాంతి కళ్యాము ,అనంతరం పల్లకి సేవా,రాత్రి ఏకాంత సేవ ,అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించబడును. ఆదివారం 29 న ఉ,,సుప్రభాతసేవ, స్వామివారికి అభిషేకము, ఉ,,10 గం,,లకు శ్రీ రామాసత్యానారయణ స్వామి వ్రతము,తీర్థప్రసాద వితర కలదు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించ బడును. ఈ కార్యక్రమాలకు ఆలయ మహారాజ పోషకులు, కే,,శే మణికొండ భూపతి రావు- చంద్రమ్మ ప్రజ్ఞాపూర్ కుటుంబ సభ్యులు, కోత్తూరి రాజు- పుష్ప నీల ఎర్రగడ్డ హైదరాబాదు వారు, ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మర్కుక్ ఎంపీపీ తాండ పాండుగౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, ఎంపీటీసి గోలి నరేందర్, గణేష్ పల్లి సర్పంచ్ మెతుకు మంజుల శ్రీరాములు, అంగడి కిష్టాపూర్ సర్పంచ్ దుద్దెడ లక్ష్మి రాములు గౌడ్, ఉపసర్పంచులు పుట్ట మహేష్, కాసుల కొండల్ రెడ్డి, తదితరులు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవ వేడుకలకు ప్రజలు, భక్తులు స్వామి వారిని దర్శించుకొని, తీర్థం ప్రసాదాలు స్వీకరించి, స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

## మత్స్యకారులకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం

**మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి**

నవతెలంగాణ-దుబ్బాక



అబద్దాలు, తప్పుడు మాటలు చెప్పడమే దుబ్బాక ఎమ్మెల్యే పనిగా పెట్టుకున్నారని, కల్లబొల్లి మాటలు చెబుతూ ఇచ్చిన హామీలు విస్మరిస్తూ కాలం వెలదీస్తున్నారని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావుపై మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ధ్వజమెత్తారు. గురువారం దుబ్బాక మండల పరిధిలోని గంభీర్‌పూర్ గ్రామంలో విలేకరులతో ఎంపీ మాట్లాడారు. ఇక్కడికి వచ్చిన కేంద్రమంత్రి ముందర మెప్పు పొందడం కోసం చేగుంటలో ప్రభుత్వ మీటింగ్ అని చెప్పి మత్స్యకారులను మోసం చేశాడన్నారు. అసలు విషయం వారి పార్టీ కమిటీల కోసం మత్స్యకారులను దుబ్బాక ఎమ్మెల్యే వాడుకున్నారని ఆరోపించారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం మత్స్యకారులకు ఎప్పటికీ అండగా ఉంటుందన్నారు. సిద్దిపేట జిల్లాలో మూడు ప్రాజెక్టులను నిర్మించడం శుభ పరిణామమన్నారు. మత్స్యకారులకు భవిష్యత్తులో చేపల ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేయడం పట్ల కృషి చేస్తుందని చెప్పారు. తెలంగాణలోనే సిద్దిపేట జిల్లాలో ఈ కేంద్రాలను అధికంగా ఏర్పాటు చేసే దిశగా కేసీఆర్ ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు. తద్వారా మత్స్యకారులు ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ముదిరాజులు కీలకపాత్ర వహించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. జెడ్పీటీసీ కడ్తాల రవీందర్ రెడ్డి, సర్పంచ్‌లు కరికె భాస్కర్, తౌడ శ్రీనివాస్, బీఆర్ఎస్ దుబ్బాక మండలాధ్యక్షుడు బాణాల శ్రీనివాస్, గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మైసయ్య, ముదిరాజ్ సంఘం నాయకులు, బీఆర్ఎస్ నాయకులు కొత్త కిషన్ రెడ్డి, పాతులోత్ బాలకిషన్, భీమసేన, కరికె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు







నవతెలంగాణ-మద్దూరు

గణతంత్ర దినోత్సవ సందర్భంగా మద్దూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బద్దిపడగా కృష్ణారెడ్డి, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ భూపతి, పోలీస్ స్టేషన్ లో ఎస్సై నారాయణ, క్యాష్ కౌంటర్‌లో రేబర్తి చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రజిత మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ మొగుళ్ల నర్సింహారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అదేవిధంగా పశు వైద్య కార్యాలయంలో డాక్టర్ హరికృష్ణ, మోడల్ స్కూల్లో ప్రిన్సిపాల్ శ్రీహరి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ మంగరాజు, విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈలు సుధీర్ బాబు, శ్రీనివాసరావు, ఎస్సీ హాస్టల్లో వార్డెన్ వెంకటరమణారెడ్డి, బి ఆర్ ఎస్ కార్యాలయంలో మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్ , కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి, మండలంలోని అన్ని గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయాల్లో, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచులు, అధికారులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం, ఎంపీడీవో శ్రీనివాస్, పి ఆర్ ఏ ఈ వినయ్ కుమార్ రెడ్డి, సూపరింటెంట్ శ్రీనివాస్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ ముదాసిర్, సీనియర్ అసిస్టెంట్ యాదగిరి, ఆర్ ఐ రమేష్, ఏఈఓ రాకేష్, పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు

**నవతెలంగాణ-చేర్యాల**

మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాలలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ ఎస్.కె ఆరిఫా, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ జి. రాజేంద్ర కుమార్, ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఎంపీడీవో తారీక్ అన్వర్,పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ భాస్కర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ సుంకరి మల్లేశం, పాత బస్టాండ్ ఏరియాలో బీఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎం.నాగేశ్వరరావు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మంచాల చిరంజీవులు, శ్రీ మహామ్మాయి దేవాలయ ఆవరణలో విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) సంఘం పట్టణ అధ్యక్షుడు మేర్గోజు సత్యనారాయణ, లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయం వద్ద ఓనర్స్ అధ్యక్షుడు బద్దిపడగ నర్సిరెడ్డి జాతీయ పతాకాలను ఎగరవేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప, మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్, మున్సిపల్ కౌన్సిలర్లు, కొమురవెల్లి దేవస్థానం కమిటీ డైరెక్టర్ కందుకూరి సిద్దిలింగం గుప్తా, మాజీ జెడ్పిటిసిలు దాసరి కళావతి, కొమ్ము నర్సింగరావు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు తడక లింగం, బీఆర్ఎస్ నాలుగు మండలాల ఇంచార్జి శివగారి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-గజ్వేల్**

వాడవాడలో గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గురువారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థ, వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాల వద్ద జాతీయ జెండాలు ఎగరవేశారు. గజ్వేల్‌లో ఉన్న సీఎం కేసీఆర్ మినీ క్యాంప్ కార్యాలయం వద్ద ఎమ్మెల్సీ యాదవ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్ జాకీర్, పార్టీ నాయకులు కార్యకర్తలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## అగ్గిపెట్టె పరిశ్రమతో మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తా

**ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ అధినేత చక్రధర్ గౌడ్**

**ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతుల పంపిణీ**



**నవతెలంగాణ-సిద్దిపేట :** సిద్దిపేటలో మహిళా సాధికారత కోసం కొత్తగా అగ్గిపెట్టె పరిశ్రమను ఏర్పాటుచేసి వంద మంది మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ అధినేత చక్రధర్ గౌడ్ అన్నారు. నీలిమ గార్డెన్‌లో అంతరంగం యూట్యూబ్ చానల్ ఆధ్వర్యంలో జరిగిన సంక్రాంతి ముగ్గుల పోటీల బహుమతులను ఆయన విజేతలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్గిపెట్టె మచ్చ అనే పేరుతో అగ్గిపెట్టెల కుటీర పరిశ్రమను త్వరలోనే ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. పరిశ్రమలో వచ్చే లాభాలను 1200 తెలంగాణ అమరవీరుల కుటుంబాలకి అందిస్తానన్నారు. తనకు మంచితనం ఎక్కువై డబ్బులు పేదలకు ఇస్తున్నానన్నారు. సునంద అనే మహిళ ఆర్థిక ఇబ్బందులలో ఉందని, ఆమె ఇద్దరు పిల్లల చదువుకు తాను ఆర్థిక సాయం అందిస్తానన్నారు. భోగి, కనుమ సంక్రాంతి పండగ రోజుల్లో ఆసక్తిగా పాల్గొన్న పోటీదారులలో 133 మందికి బహుమతులు తన సొంత డబ్బులతో అందిస్తున్నట్లు తెలిపారు. మొదటి బహుమతిగా రూ.51,111/-లు, రెండో బహుమతిగా ఇద్దరు విజేతలకు రూ.25,111/-లు, పదిమందికి మూడో బహుమతి విజేతలుగా రూ.11,111/-లు, ఇరవైమందికి నాల్గవ బహుమతిగా రూ.5111/-లు వందమంది ఇతర విజేతలకు వెండి భరిణెలను బహుకరించారు. పోటీలో మొదటి బహుమతి సిద్దిపేటకు చెందిన కొక్కొండి లహరి సొంతం చేసుకుంది. ఫౌండేషన్ ప్రతినిధులు, నాయకులు అరుషికారెడ్డి, కొత్తపల్లి వేణుగోపాల్, జనార్ధన్, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ



**నవతెలంగాణ-సిద్దిపేట :** సిద్దిపేట పత్తి మార్కెట్ యార్డులో రిపబ్లిక్ డే సందర్భంగా మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు మచ్చ విజిత వేణుగోపాల్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గంప రామచంద్ర రావు, డైరెక్టర్లు, నాయకులు, మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## శివాలయానికి భూమి పూజ చేసిన ఎంపి



**నవతెలంగాణ-దుబ్బాక**

మండలంలోని పోతారం గ్రామంలో నూతనంగా నిర్మించతలపెట్టిన శివాలయ నిర్మాణానికి మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి గురువారం భూమిపూజ చేశారు. అదేవిధంగా రెడ్డి సంఘం గృహ ప్రవేశానికి హాజరై కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి, జెడ్పీటీసీ కడతాల రవీందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ అస్క రవి, సర్పంచ్ గడీల జనార్దన్ రెడ్డి,బిఆర్ఎస్ దుబ్బాక మండలాధ్యక్షుడు బాణాల శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

## పార్టీకి కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

### బీఆర్ఎస్ నాయకులు జీడిపల్లి రవి, శ్రీనివాస్ గౌడ్, వెంకట్ రెడ్డీ



**నవతెలంగాణ-మిరు దొడ్డి**

పార్టీకి కార్యకర్తలు సైనికుల వలే పని చేయాలని బీర్ఎస్ మండల అధ్యక్షుడు జీడిపల్లి రవి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు శ్రీనివాస్ గౌడ్, వెంకట్ రెడ్డిలు అన్నారు. గురువారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు రుద్రారం గ్రామంలో బూత్ కమిటీలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దుబ్బరాజం, పర్శారాములు ఏఎంసి డైరెక్టర్, నాగరాజు అన్న బీఆర్ఎస్ పార్టీ గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**నవతెలంగాణ-ములుగు :** మండల పరిధిలో తునికి బొల్లారంలో బంధాల నర్సింలు గురువారం పురుగుల మందు తాగి మృతి చెందాడు. నిరుపేద కుటుంబనికి తునికి బొల్లారం గ్రామ సర్పంచ్ వీరన్నగారి పావని జగదీశ్వర్ రెడ్డి, పీఏసీఎస్ వైస్ చెర్మన్ కుక్కల నరేష్ గౌడ్‌లు రూ.15 వేల ఆర్థిక సహాయం చేశారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి



**నవతెలంగాణ- గజ్వేల్**

విద్యార్థులు క్రీడల్లో రాణించాలని గజ్వేల్ మండలం బయ్యారం గ్రామ సర్పంచ్ మద్దూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం ఆటల పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు క్రీడారంగంలో మంచి ప్రతిభ చాటాలని ఆయన సూచించారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడా రంగానికి పెద్ద పీట వేస్తుందని, విద్యతో పాటు క్రీడారంగంలో కూడా విద్యార్థి లోకం రాణించాలన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు, ఎంపీ ప్రభాకర్ రెడ్డిల కృషితో గ్రామ అభివృద్ధి జరుగుతుందన్నారు. అనంతరం గ్రామంలో గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా గ్రామంలో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు డ్రై ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అనురాధ, ఉప సర్పంచ్ ఆరోగ్య కుమార్, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మద్దూరి రవీందర్ రెడ్డి, మండల బి ఆర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు పంగ మోహన్ బాబు, గ్రామ వార్డు సభ్యులు అల్లం కసారెడ్డి, బిక్షపతి, కనకయ్య, రాములు, బాలవ్వ తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

**నవతెలంగాణ ములుగు :** మండల పరిధిలోని తునికి బొల్లారం గ్రామంలో బంధాల నరసింహులు 30 సంవత్సరాలు బుధవారం ఉదయం వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి గుర్తుతెలియని పురుగుల మందు తాగి అపస్మారిక స్థితిలోకి వెళ్ళగా మృతుని కుటుంబ సభ్యులు దగ్గర్లోని ఆర్వీఎం ఆసుపత్రికి తీసుకెళ్లారు చికిత్స పొందుతూ మృతుడు బుధవారం రాత్రి 11:30 గంటలకు మృతి చెందాడు చేతికి అందిన కొడుకు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. తండ్రి ఫిర్యాదు మేరకు ఎస్సై రంగా కృష్ణ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

**నవతెలంగాణ-మర్కుక్**

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని, విద్యావ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టి విద్యార్థుల భవిష్యత్తుకు పటిష్టమైన పునాదులు వేసేలా ఆధునిక సంస్కరణలకు తీసుకువచ్చి మన ఊరు మన బడి, తొలి మెట్టు కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టిందని మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రామచంద్రం యాదవ్,వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డిలు అన్నారు. గురువారం మండల పరిధిలోని దామరకుంట ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 120 మంది విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫాంలను ఎంపీటీసి ఫోరం మండలాధ్యక్షులు రాజమైన కృష్ణ యాదవ్, సర్పంచ్ గాయత్రి బాలనర్సయ్య, గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి బాబుయాదవ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రజితతో కలసి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి భవిష్యత్తులో ఉన్నతస్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. ప్రపంచ స్థాయిలో మన విద్యార్థులు పోటీ పడే విధంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి విప్లవాత్మకమార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు . పాఠశాలలను అభివృద్ధి చేసి నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు



చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పత్తి అంజనేయులు, పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ చంద్రమౌళి, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు బి.మహేష్ యాదవ్, నాయకులు సంతోష్, రమేశ్, సాయికుమార్ గౌడ్, ఎన్.పరమేష్,తదితరులున్నారు.

# బాబాసాహెబ్ బాటలో నడుద్దాం, భవిష్యత్ తరానికి ఆదర్శమవుదాం

**నవతెలంగాణ -గజ్వేల్**

గజ్వేల్ మండల పరిధిలోని బెజుగామ గ్రామంలో గురువారం 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా డీబీఎఫ్ (దళిత బహుజన ఫ్రంట్) చేపట్టిన రెండు నెలల భారత రాజ్యాంగ ప్రచారోద్యమ కరపత్రాలను డీబీఎఫ్ నాయకులు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు, గ్రామ సర్పంచ్ అండలు, సత్యానారాయణ, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు వెంగల స్వామి, గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ డైరెక్టర్ చిటుకుల మధుసూదన్ రెడ్డి, అంబేద్కర్ యువసేన యూత్ అధ్యక్షులు దివాకర్ పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి భారత రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేసి ఘన నివాళులర్పించారు. బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రపంచ మేధావి ఈ దేశానికి దశ,దిశ నిర్దేశించిన గొప్ప మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు. నేటికి భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 74 సంవత్సరాలు పూర్తవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, గ్రామ సెక్రెటరీ సంతోష్ రెడ్డి, గ్రామ పెద్దలు రాజు, సురేందర్,బాల్




రాజు,అంబేద్కర్ యూత్ సభ్యులు,మధు,సాయి కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో అధికారం కాంగ్రెస్‌దే

**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నర్సారెడ్డి**

**నవతెలంగాణ -గజ్వేల్**

మరో ఏడాదిలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచి అధికారంలోకి వస్తుందని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి అన్నారు. గురువారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలో ఆరో వార్డులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాదాచార్లకు, ప్రయాణికులకు, వృద్ధులకు కావాల్సిన పలుచోట్ల కూర్చునే బెంచీలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయాన్ని సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఏఐసీసీ అధినేత రాహుల్ గాంధీ, పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ రాజకీయాలే కాకుండా సమాజ సేవ కోసం పలు సేవా కార్యక్రమాలను త్వరలోనే తీసుకోబోతుందని ఆయన చెప్పారు. గజ్వేల్ నియోజకవర్గంలో సిద్దిపేట జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై క్షేత్రస్థాయిలో కార్యకర్తలు



పనిచేస్తున్నారని పార్టీ పిలుపు కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాయిని యాదగిరి, యూత్ కాంగ్రెస్ నాయకురాలు అక్షయ రెడ్డి.కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, వహీద్, మల్లారెడ్డి, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నాయకులను గ్రామాల్లో తిరుగనివ్వద్దు

**మద్దూరు ఎంపీపీ బద్దపడగ కృష్ణారెడ్డి**

**నవతెలంగాణ-మద్దూరు**

తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులను ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం ఇబ్బందుల పాలు చేస్తుందని మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని లద్నూర్ గ్రామంలో కురుమ సంఘం భవన నిర్మాణ పనులకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేని బీజేపీ నాయకులను గ్రామాల్లో ప్రజలు తిరగనివ్వవద్దని ఆయన కోరారు. భారతదేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అభివృద్ధి చేస్తున్నారన్నారు. జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని కురుమ సంఘం అభివృద్ధి కోసం ఐదు లక్షల నిధులను కమిటీ హాల్ ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం, పీఏసీఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, సర్పంచ్



జీడి కంటి సుదర్శన్, ఎంపీటీసీ గుజ్జుక సమ్మయ్య, ఉపసర్పంచ్ బెడద కుమారస్వామి, గ్రామ శాఖ అధ్యక్షుడు నంద శ్రీనివాస్, కొమరవెల్లి దేవస్థానం డైరెక్టర్ కాసర్ల కనకరాజు, గ్రామస్తులు కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అంటేనే బడుగు, బలహీన వర్గాల ప్రభుత్వం

**మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి**

**నవతెలంగాణ-దుబ్బాక**

బీఆర్ఎస్ అంటేనే బడుగు, బలహీన వర్గాల ప్రభుత్వమని, కులవృత్తులను ప్రోత్సహిస్తూ వారి అభివృద్ధికి పాటుపడుతున్న ఏకైక ప్రభుత్వం సీఎం కేసీఆర్ ప్రభుత్వమని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం దుబ్బాక మండల పరిధిలోని గంభీర్ పూర్ గ్రామంలో అంబేద్కర్, యాదవ, ముదిరాజ్ సంఘాల భవనాలకు మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి,ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి,జెడ్పిటిసి కడ్తాల రవీందర్ రెడ్డి,సర్పంచ్ కరికే భాస్కర్ తో కలిసి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ పనులను ప్రారంభించారు.ఎంపీ మాట్లాడుతూ, తన ఎంపీ ల్యాడ్స్ నుండి రూ.40 లక్షల నిధుల తో యాదవ,ముదిరాజ్,అంబేద్కర్,రెడ్డి సంఘ భవనాలను గంభీర్ పూర్ గ్రామంలో నిర్మించడం జరుగుతుం దన్నారు.కుల వృత్తులపై



ఆధారపడ్డ వారి సంక్షేమం వారి బలోపేతానికి సీఎం కేసీఆర్ సర్కార్ కృషి చేస్తుందన్నారు.గత ప్రభుత్వాల హయాంలో కులవృత్తులను నమ్ముకున్న వారి బ్రతుకులు ఆగమ్యగో చరమైనాయని విమర్శిం చారు.తెలంగాణ ఏర్పడ్డాక కులవృత్తులకు ప్రోత్సాహం అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్ సర్కార్‌దేనన్నారు. వైస్ ఎంపిపి అస్క రవి, టీఆర్ఎస్ దుబాక మండలాధ్యక్షుడు బాణాల శ్రీనివాస్, మైపాల్ రెడ్డి, భీమసేన,కరికె శ్రీనివాస్,పలు కులసంఘాల నాయకులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## షర్మిల పాదయాత్రను విజయవంతం చేయాలి

**నవతెలంగాణ-నంగునూరు :** వైయస్ఆర్ తెలంగాణ అధినేత్రి షర్మిల చేపడుతున్న మహాప్రజా ప్రస్థాన పాదయాత్ర తిరిగి ఈ నెల 28 వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం నుంచి ప్రారంభం అవుతున్న యాత్రను విజయవంతం చేయాలని వైయస్సార్ టీపీ మండల కన్వీనర్ యం.డి.ఇమ్రాన్ కోరారు. గురువారం నంగునూరు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ పాదయాత్రకు పూర్తి రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. 3500 కిలో మీటర్ల పూర్తి చేసుకున్న యాత్రను అవరోధాలు సృష్టించడం వల్ల తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందన్నారు. పాదయాత్రకు లభిస్తున్న ఆదరణ చూసి జీర్ణించుకోలేక అవరోధాలు సృష్టించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. నాయకులు కడారి సత్తిరెడ్డి, వంగ రాజిరెడ్డి, బడుగు సదానందం, బోజు రాములు, బడే అశోక్, నవీన్, రఫీ తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ వెటర్నరీ అధికారిగా అశ్విని



**నవతెలంగాణ జోగిపేట**

జోగిపేట పశువైద్య శాఖలో (1962) వెటర్నరీ అసిస్టెంట్ గా పనిచేస్తున్న అశ్విని ఉత్తమ అధికారిగా ఎంపికయ్యారు. గురువారం జిల్లా కేంద్రంలో కలెక్టర్ శరత్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. జిల్లాలో ఉత్తమ అధికారిగా అవార్డు రావడం పట్ల ఆమె సంతోషాన్ని వ్యక్తం చేశారు. మరింత బాధ్యత పెరిగిందని ఆమె అన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన చెరుకు శ్రీనివాసరెడ్డి



**నవతెలంగాణ-చేగుంట**

చేగుంట మండలం చిన్నశివనూర్ గ్రామం ఎస్సీ కాలనీలో పిట్టల అంజమ్మ, చిన్న కొడుకు కూతురు మధుమతి గ్యాస్ లీకై పేలిన సంఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలను దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గురువారం పరామర్శించారు. ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో కాశ బోయిన శ్రీనివాస్, ఆగం, ఆంజనేయులు, రాజు, మహేష్, రమేష్, ఎం శ్రీనివాస్, ఎండి తాయాబ్, సిహెచ్ శ్రీనివాస్, డాక్టర్ కృష్ణ, ఎండి ముజామిల్ పాల్గొన్నారు.

## సాంగోలి రాయన్నకు నివాళి



**నవతెలంగాణ-నారాయణఖేడ్**

కురుమ వీరుడు, తెల్ల దొరల అరాచకాల పాలనకు చరమ గీతం పాడిన సూర్యుడు సాంగోలి రాయన్న కురుమ వర్గంతికి డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి టీపీసీసీ ఉపాధ్యక్షులు, పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి మాజీ డీసీసీ ప్రధాన కార్యదర్శి గురువారం హాజరయ్యారు. ఆయన చిత్రపటానికి నివాళు లర్పించారు. కార్యక్రమంలో అంజిరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ కాషాయ్య, సర్పంచ్ కుర్రె శ్రీనివాస్‌రెడ్డి, కాలే రాజు, కిషన్ నాయక్, జైపాల్ నాయక్, బీమ్రావ్ పాటిల్, అశోక్, విశ్వనాథ్, ప్రవీణ్, మంచేందర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీకాంత్, కృష్ణ, మారుతి, హలిగే లక్ష్మణ్, రాజు, సిమన్, విజయ రాథోడ్, విఠల్, శ్రీకాంత్, సిద్ధు, అభి, రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి పెళ్లికూతురుకు ఆర్థిక సాయం



**నవ తెలంగాణ-మద్దూరు**

మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో పాడి రైతు నారబోయిన ఉప్పలయ్య కూతురువాహనికి సిద్దిపేట విజయ డైరీ తరఫున పుస్తె మట్టల కోసం 5000 రూపాయలను పెళ్లి కూతురుకు గురువారం అందజేశారు ఈ కార్యక్రమంలో చేర్యాల బి ఎం సి యు మేనేజర్ మురళి సొసైటీ అధ్యక్షుడు చెవిటి మహేష్ పాడి రైతులు ఉన్నారు

## సీఎంఆర్ఎఫ్ ఎల్‌వోసీ అందజేత



**నవతెలంగాణ మద్దూరు**

మండలం ధర్మారం గ్రామానికి చెందిన ఉట్ల ప్రమీల రెడ్డికి 40 వేల ఎల్ ఓసి నీ బి ఆర్ ఎస్ నాయకులు నాగపురి కిరణ్ కుమార్ బాధితురాలికి గురువారం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమీల రెడ్డి అనారోగ్య సమస్యతో వైద్యానికి ఖర్చుకాగా, విషయాన్ని తన దృష్టికి తీసుకురావడంతో, వెంటనే స్పందించి మంత్రి హరీష్ రావు సహకారంతో సీఎం ఆర్ఎఫ్ నిధి నుండి 40 వేల రూపాయల మంజూరు చేయించినట్లు ఆయన తెలిపారు. సర్పంచ్ రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ యాకూబ్, ఇంద్రారెడ్డి, ఉదయ్ కుమార్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## కరుణాకర్ కుటుంబానికి ఆర్థిక సహాయం



**నవతెలంగాణ-తొగుట**

ఎంతో భవిష్యత్తు ఉన్న రామెల్ల కరుణాకర్ గుండె పోటుతో మృతి చెందడం బాధాకరమని ముత్యాల పరమేష్ అన్నారు. గురువారం మండల కేంద్రానికి చెందిన రామెల్ల కరుణాకర్ ఇటీవల గుండె పోటు తో మృతి చెందిన విషయం తెలిసిందే,ఈ విషయం తెలుసుకుని వారికి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో రామ చందర్, అరుణ్, అనిల్, బిక్షపతి, శ్రీకాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆరేపల్లి పరామర్శ



**నవతెలంగాణ-బెజ్జంకి**

మండల కేంద్రానికి చెందిన కందుకూరి రవీంద్ర చారి ఇటీవల మృతి చెందగా మృతుని కుటుంబ సభ్యులు, కుమారుడు నగేష్‌ను గురువారం మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. గుగ్గిల్లలో వెంకటకిషన్ చిత్రపటానికి ఎన్టీ సుభాష్ తో కలిసి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

# జాతీయ జెండా ఆవిష్కరించకుండా అవమానించిన హెచ్ఎం









**నవతెలంగాణ - చేగుంట**

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ జెండాను ఆవిష్కరించకుండా హెచ్ఎం కుంటిసాకులు చెబుతూ దాటవేసిన సంఘటన చేగుంట మండలం ప్రాథమిక బాలికల పాఠశాలలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి... చేగుంట పట్టణ కేంద్రం రైల్వే స్టేషన్ రోడ్‌లో ప్రాథమిక బాలికల ప్రధానోపాధ్యాయురాలు సుమలత గణతంత్ర వేడుకల్లో జాతీయ జెండాను ఆవిష్కరించకుండా, ఉన్నత పాఠశాలలో జెండా ఆవిష్కరణకు హాజరయ్యారు. ప్రాథమిక పాఠశాలలో జాతీయ జెండాను ఎందుకు ఎగరవేయలేదని ప్రశ్నిస్తే అంతు లేని సమాధానాలు చెబుతున్నారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భంగా జాతీయ జెండాను ఎగరేయకుండా ప్రధానోపాధ్యాయురాలు వ్యవహరించిన తీరుపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జాతీయ జెండాను గౌరవించాల్సిన బాధ్యత గల గురువు, విద్యాబుద్ధులు చెప్పే ప్రధానోపాధ్యాయురాలే ఇలా చేస్తే ఎలా అని వాపోతున్నారు. ప్రాథమిక పాఠశాలలో జాతీయ జెండాను ఎగరేయకుండా అవమానపర్చిన ప్రధానోపాధ్యాయురాలిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయంపై ప్రధానోపాధ్యాయురాలు సుమలతను ఫోన్‌లో వివరణ కోరగా గత రెండు సంవత్సరాల నుంచి ఎగరవేయడం లేదన్నారు. ఉన్నత పాఠశాలలో హాజరవుతున్నానని తెలిపారు. తనను ఎవ్వరూ ప్రశ్నించాల్సిన అవసరం లేదని, మీరు ఏదైనా చేసుకోవచ్చని సమాధానం ఇచ్చారు.

**నవతెలంగాణ-పుల్కల్**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను అవమానించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, వారిపై కేసులు నమోదు చేయాలని పలు సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. పుల్కల్ మండల కేంద్రంలోని ఏపీజీవీబీ బ్యాంకు ముందు ఆ బ్యాంకు మేనేజర్, సిబ్బంది గురువారం జాతీయ జెండాను ఎగురవేశారు. జెండాను ఎగుర వేసిన గంటలోపే... జెండా అవనతం కావడాన్ని చూసిన వారు అవాక్కయ్యారు. జాతీయ జెండాను అవమానించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, వారిపై కేసులు నమోదు చేయాలని పలు యువజన సంఘాల నాయకులు కోరుతున్నారు.

# అంత్వార్‌లో హాత్‌సే హాత్ జోడో యాత్ర ప్రారంభం



**నవతెలంగాణ-నారాయణఖేడ్**

అంతార్ గ్రామంలో గురువారం ఏఐసీసీ, పీసీసీ పిలుపు మేరకు హాత్‌సే హాత్ జోడో యాత్ర ను టీపీసీసీ ఉపాధ్యక్షులు సురేష్ శేట్కార్, నగేష్ శేట్కార్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాకేష్ శేట్కార్ ప్రారంభించారు. ప్రతి గడప గడపకు తిరుగుతూ గాంధీ సిద్ధాంతాలు, భారత్ జోడో యాత్ర స్ఫూర్తిని, దేశ సమగ్రతను ప్రజలకు వివరిస్తూ గ్రామంలో పర్యటించారు. ముందుగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బసవేశ్వర జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఖేడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహెర్ అలీ, ఖేడ్ పట్టణం కాంగ్రెస్ అధ్యక్షులు సాయిలు పటేల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవ చారి,రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి జనార్దన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్ పటేల్,శంకరం పేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మధు, కంగ్టి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మలరెడ్డి,ఖేడ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివ కుమార్,ఖేడ్ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిలు, ఖేడ్ నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షులు నెహ్రూ నాయక్, మాజీ జెడ్పీటీసీ లక్ష్మింగ్,మాజీ సర్పంచ్ బొరంచ నారాయణ,మాజీ ఎంపీటీసీ విజయ్ కుమార్ పటేల్ పి ఎ సి ఎస్ డైరెక్టర్ బస్వరాజు, పిఎసిఎస్ డైరెక్టర్ కుపెందర్ రెడ్డి, మారుతి రెడ్డి,నాగరత్నం,మాజీ ఎంపీటీసీ మారుతి నాయక్,మాజీ ఎంపీటీసీ శంకర్,మాజీ ఎంపీపీ రామారావు,శంకరం పెట్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగ రెడ్డి,నారాయణ రెడ్డి,బిక్కిరం,సర్దార్ నాయక్,%జూఖం% డైరెక్టర్ రాములు, అంత్వార్ గ్రామ కాంగ్రెస్ నాయకులు శంకర్ పటేల్, వీర్ శెట్టి పటేల్,వేను పటేల్,మాజీ సర్పంచ్ నిజు పటేల్, సంగమేశ్వర్ పటేల్,సాంగు పటేల్, పిఎసిఎస్ డైరెక్టర్ దరతి,కిరణ్, రాం రెడ్డి,అంజి రెడ్డి,సంగారెడ్డి,కంశెట్టి,ప్రభు,మహరుద్రప్ప, బిరాదర్ బాళప్ప,విఠల్, ఏవాన్,నర్సింలు, బాబూ, అవుటి నర్సయ్య,లక్ష్మణ్,ఆకుల రాజు,శివకుమార్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్రాంతి కిరణ్‌కు విరహత్ క్షమాపణ చెప్పాలి

**టీయూడబ్ల్యూజే ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి**



**నవతెలంగాణ జోగిపేట**

జర్నలిస్టుల సంక్షేమం కోసం ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఎంతో కృషి చేస్తున్నారని, ఆయనపై విరహత్ అలీ లేనిపోని ఆరోపణలు చేయడం మంచి పద్ధతి కాదని టీయూడబ్ల్యూజే ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన జోగిపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వానికి, జర్నలిస్టులకు మధ్య వారధిగా ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఉండి జర్నలిస్టుల సంక్షేమం అమలు కోసం నిత్యం కృషి చేస్తున్నారని తెలిపారు. విరహత్ అలీ ఉనికి ప్రమాదకరమైనదన్నారు. ప్రశాంతంగా ఉన్న జర్నలిస్టుల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నాడని ఆరోపించారు. జర్నలిస్టుల ఐక్యత దెబ్బ తీయాలని వ్యక్తిగత అజెండాతో ఎమ్మెల్యే పై విమర్శలు చేయడం సరికాదన్నారు. జర్నలిస్టుల కోసం పని చేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని అక్కసుతో మాట్లాడుతున్నారని తెలిపారు. ఇండ్ల స్థలాల వచ్చే సమయంలో అవాకులు చెవాకులు పేలడం సమంజసం కాదన్నారు. గజ్వేల్ ప్రెస్‌క్లబ్‌లో అతను చేస్తున్న బాగోతాలు అందరికీ తెలుసన్నారు. ప్రెస్ క్లబ్ పేరుతో దందాలు చేస్తున్నారని ఆరోపించారు. మతిభ్రమించి మాట్లాడుతున్నాడని, జర్నలిస్టుల సంక్షేమం కోసం అతను చేసింది ఏమి లేదన్నారు. ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, అల్లం నారాయణ కు విరహత్ అలీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అందోల్ నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం ఇవ్వడానికి ఎమ్మెల్యే క్రాంతికిరణ్ సిద్ధంగా ఉన్నారన్నారు. ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆకుల రాంబాబు, జిల్లా కార్యదర్శి యదగిరిగౌడ్ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీధర్, యోగనంద రెడ్డి, వేణు, పరుశు రాం, సునీల్, శ్రీనివాస్, దిలీప్ సురేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కుమార్ గౌడ్, అందోలు నియోజక వర్గ అధ్యక్షుడు గాజుల పవన్ కుమార్ (శ్రీవఎం%) అధ్యక్షుడు ప్రదీప్ గౌడ్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, సభ్యులు కాశీ, చంద్ర శేకర్, సంతోష్, రమేష్ ,కుమార్, రాజేష్, సంజీవ్ కుమార్, మధు, ఉమాశంకర్, అనిల్ చారి సందీప్, రాజమల్లయ్య జర్నలిస్టులు పాల్గొన్నారు.

## రజక సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన



**నవతెలంగాణ జహీరాబాద్**

అన్ని వర్గాల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. గురువారం జహీరాబాద్ పట్టణంలో రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించనున్న రజక సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ పెంట రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోహీఉద్దీన్, డి ఆర్ యు సి సి షేక్ ఫరీద్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు నామ రవి కిరణ్, మొహమ్మద్ యూనిస్, రజక సంఘం పట్టణ అధ్యక్షులు సందీప్ రాజ్, వైస్ ప్రెసిడెంట్ మాణిక్యం, రాజు, రాజు, వెంకటేశం, శివన్న, అశోక్, శ్రీకాంత్, వోగులప్ప, సిద్దు, రవి, శ్రీనివాస్ వందరి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



**నవతెలంగాణ-మునిపల్లి**

మోటార్ సైకిల్‌పై వెళుతున్న యువకుడిని వెనుకనుంచి లారీ ఢీకొడంతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మునిపల్లి మండలం కంకోల్ వద్ద జాతీయ రహదారిపై జరిగింది. ఎస్సై చల్లా రాజశేఖర్ కథనం ప్రకారం... కోహీర్ మండలం బడంపేట గ్రామానికి చెందిన రాచమల్ల సురేష్(29) బుధవారం సాయంత్రం వ్యక్తిగత పనిపై బుదేరాకు వెళ్లాడు. 10 గంటలకు తిరిగి ఇంటికి మోటార్ సైకిల్‌పై వెళుతుండగా కంకోల్ శివారులోని పాషబుద్దీన్ దాబా వద్ద వెనకనుంచి లారీ ఢీకొనడంతో అతని తలకు, కడుపులో బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. అతని భార్య నవనీత ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి



**నవ తెలంగాణ-న్యాల్‌కల్**

గంగ్వార్ గ్రామంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని బల్రాంరెడ్డి విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, నోట్‌బుక్స్, పలకలు, పెన్స్ పంపిణీ చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు సునీత మరియు వారి ఉపాధ్యాయ బృందం, మల్లేష్, ప్రభాకర్, వెంకట్, అశోక్‌రెడ్డి, విఠల్, రాజు, సందీప్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, సాయి యాదవ్, మహేందర్ యాదవ్ పాల్గొన్నారు.

## పేటలో కశెట్టి స్కిన్ క్లినిక్ ప్రారంభం

**నవతెలంగాణ-సదాశివపేట**

సదాశివపేటలో నూతనంగా కశెట్టి స్కిన్,హెయిర్ క్లినిక్‌ను మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, కౌన్సిలర్ పిల్లోడి విశ్వనాథం గురువారం ప్రారంభించారు. అనంతరం అధునాతన పరికరాలు, వాటి పనితీరును పరిశీలించారు. క్లినిక్ నిర్వాహకులు వైద్యులు కశెట్టి సృజన్ కుమార్, కశెట్టి శ్రావణి, కౌన్సిలర్లు ముబీన్, వీరేశం, సతాని శ్రీశైలం, శంకర్‌గౌడ్, నాయకులు శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

## పర్యావరణం పై అవగాహన

మొక్కలను పంపిణీ చేస్తున్న పెట్రోల్ బంక్ యాజమాన్యం..



**నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్**

మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించడం వలన ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చని పెట్రోలియం సేల్స్ ఆఫీసర్ వీరన్న అన్నారు. 74వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని సిద్దిపేట అర్బన్ మండలం ఏన్సాన్ పల్లిలోని పెట్రోల్ బంక్‌లో మొక్కలను పంపిణీ చేస్తూ వాహనదారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీలర్లు ఈశ్వర్, స్వామి, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలి



**నవతెలంగాణ- మద్దూరు**

విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని బీసీ సంఘర్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబాల మహేష్ గౌడ్ కోరారు. ఈ సందర్భంగా చేర్యాల మండలంలోని అర్జున్ పట్ల గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు బహుమతుల ప్రధాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అంబాల మహేష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు తన వంతుగా బహుమతులను ప్రధానం చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఆయన కోరారు క్రమశిక్షణతో విద్యాభ్యాసం కొనసాగిస్తూ పాఠశాలకు గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భీమ్ రెడ్డి మధుసూదన్ రెడ్డి, ఉపసర్పంచ్ సింగపాక లక్ష్మి, నాయకులు తడకపల్లి నరేష్, తాళ్లపల్లి నరసింహులు గౌడ్, కుమార్, లింగంపల్లి బాబు, కొలుపుల రాము, ముజీబ్, తదితరులు పాల్గొన్నారు.

## 28న జాబ్ మేళ



**నవతెలంగాణ-సిద్దిపేట**

టైమ్స్ ప్రో వారి సౌజన్యంతో, జిల్లా ముదిరాజ్ ఎంప్లాయిస్, ప్రొఫెషనల్ అసోసియేషన్ (మేప) వారి ఆధ్వర్యంలో 28 సంత్సరాలలోపు గల యువతీ, యువకులకు ఈ నెల 28న పట్టణంలోని న్యూ జనరేషన్ కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు మేప జిల్లా అధ్యక్షులు పిట్ల ఆంజనేయులు ముదిరాజు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ దేశంలోని ప్రముఖ ప్రైవేట్ బ్యాంకులు అయిన ఐసిఐసిఐ, హెచ్ డి ఎఫ్ సి, కోటక్ మహేంద్ర, టాటా ఏఐఏ వంటి కంపెనీలలో డిగ్రీ ఉత్తీర్ణులైన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. జాబ్ మేళాకు వచ్చేవారు తమ రెజ్యూమ్, అర్హత గల జిరాక్స్ కాపీలతో హాజరు కావాలన్నారు. ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు నాయిని కృష్ణ ముదిరాజు, పులి దేవేందర్ ముదిరాజు, ఆనాల నాగరాజు, పాతర్ల వెంకటేశ్వర్లు, బోనాల శ్రీనివాస్, బుస్స నరేష్, బోనాల నర్సింలు, గాడిచెర్ల సతీష్, సిద్దిపేట పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మిద్దె రవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

**నవతెలంగాణ కొండపాక**

కుకునూరు పల్లి మండలం మంగోల్ గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరేశం గురువారం స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కిరణ్, నాయకులు కనకయ్య పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# లైసెన్స్ లేకుండా ప్రయాణం నేరం

**నర్సాపూర్ జడ్జీ అనిత**

**నవతెలంగాణ చిలిపిచేడ్**

గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని గురువారం గౌతపూర్ గ్రామంలో మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ జడ్జి అనిత ఆధ్వర్యంలో చట్టాలపైన అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపినవారికి కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రాథమిక హక్కులు, బాధ్యతలపై ప్రజలకు అవగాహన కల్పించారు. న్యాయం, కోర్టు విలువలను వివరించారు. సీనియర్ సిటిజన్ చట్టం ప్రకారం వృద్ధుల పట్ల బాధ్యతగా వారిని సంరక్షించుకుంటూ వారి ఆలనా పాలన చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. లేనియెడల చట్టరీత్యా శిక్షించబడతారన్నారు. ప్రజలందరూ చట్టాలపైన అవగాహన కలిగి



ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సహాయ న్యాయవాది (ఏ.జి.పి) సత్యనారాయణ, చిలిపిచేడ్ ఎస్సై మహ్మద్ గౌస్, లీగల్ సర్వీస్ మహిళా న్యాయవాది స్వరూప రాణి తదితరులు పాల్గొన్నారు.

# కంకర మిషన్ల ద్వారా కష్టాలు ఎన్నో

**ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావుకు వినతి పత్రం**

**నవతెలంగాణ-వెల్దుర్తి**

పుట్టగొడుగుల్లాగా పుట్టుకొస్తున్న కంకర మిషన్ వల్ల నష్టాలెన్నో జరుగుతున్నాయని మాసాయిపేట మండలం రామంతపూర్ గ్రామస్తులు ఆరోపించారు. గ్రామపంచాయతీ పరిధిలో బాలాజీ స్టోన్ కంకర మిషన్ వైష్ణవి కంకర మిషన్ ద్వారా విడుదలయ్యే డస్టు పౌడర్ బండను బ్లాస్టింగ్ చేసేటప్పుడు పెద్ద పెద్ద బండ రాళ్లు ఎగిసిపడి మూగజీవాలపై పడి మరణించిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని బ్లాస్టింగ్ వలన బోరు బావులు కుంగి పోయాయని తెలిపారు. పంట పొలాలు పండలేకపోతున్నాయని గ్రామంలోని ఇండ్లు పగుళ్ళు ఏర్పడుతున్నాయని బుధవారం హైదరాబాదులోని ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ఇంట్లో కలిసి వినతిపత్రం అందజేశారు. రామంతపూర్ ప్రజలు గురువారం తెలియజేశారు బాలాజీ కంకర మిషన్ వైష్ణవి కంకర మిషన్ వెంటనే తొలగించి రామంతపూర్ ప్రజల ప్రాణాలను కాపాడవలసిందిగా విన్నవించా



మన్నారు ఈ కార్యక్రమంలో రాములు ఎల్లయ్య నాగరాజు ఆంజనేయులు వెంకటేష్ గౌడ్‌తో పాటు మరి కొంతమంది ఉన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కలెక్టర్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్**

**నవతెలంగాణ-కొండపాక**

సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ హాజరై జాతీయ పతాకావిష్కరణ గావించారు. ముందుగా సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ శ్వేత, జిల్లా కలెక్టర్ వేరువేరుగా పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. జాతీయ పతాకావిష్కరణ అనంతరం జిల్లా కలెక్టర్ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు ముజామిల్ ఖాన్, శ్రీనివాసరెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, అడిషనల్ డిసిపి మహేందర్, కలెక్టరేట్ ఏవో రెహమాన్, కలెక్టరేట్ సిబ్బంది. వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-కొండపాక** : కొండపాక కుకునూరుపల్లి మండలాల్లో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొండపాక మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ముందు ఎంపీడీవో రామిరెడ్డి, తహసిల్దార్ కార్యాలయం ముందు తహసిల్దార్ రామేశ్వర్, ఎంఆర్సి వద్ద ఎంఈఓ శ్రీనివాసరెడ్డి, పిఎసిఎస్ వద్ద వైస్ చైర్మన్ పి. అమరేందర్ గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ చిట్టి మాధురి జాతీయ పతాకాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ రాగల సుగుణ దుర్గయ్య ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సాయిబాబా అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే కుకునూరుపల్లిలో తహసీల్దార్ కార్యాలయం ముందు తహసిల్దార్ ఆశాజ్యోతి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ స్టేట్ కమిటీ డైరెక్టర్ కోలసద్గుణ పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. గ్రామపంచాయతీ ముందు సర్పంచ్ జయంతి నరేందర్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

**నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్** : హుస్నాబాద్ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. హుస్నాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కుమారస్వామి జెండాను ఆవిష్కరించారు. హుస్నాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సై శ్రీధర్ జెండాను ఆవిష్కరించారు. నవభారత్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ పాఠశాలలో డైరెక్టర్ గంగరవేణి రాజు, రవి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లకావత్ మానస సుభాష్ అధికారులు సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

**నవ తెలంగాణ-దుబ్బాక** : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం దుబ్బాక పురపాలిక



కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఏంఆర్ఓ ఎండి.సలీమ్ మియా ఎమ్మెల్యే రఘునందన్ రావుతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి, ఎంపిపి కొత్త పుష్పలత కిషన్ రెడ్డి, ఏఎంసీ చైర్ పర్సన్ చింతల జ్యోతి కృష్ణ,కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు,ఉప తహసీల్దార్లు రాజిరెడ్డి,సందీప్,ఆర్ఐ నరసింహారెడ్డి, కార్యాలయ సిబ్బంది,బిఆర్ఎస్,బిజెపి నాయకులు పలువురున్నారు.

**నవతెలగాణ-దౌల్తాబాద్** : గణతంత్ర దినోత్సవ సందర్భంగా మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలలో రెపరెపలాడిన మువ్వల జెండా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గంగాధరి సంధ్య తాసిల్దార్ కార్యాలయంలో సుజాత, ప్రభుత్వ ఆసుపత్రి లో డాక్టర్ నాగరాజు, ఐకెపి కార్యాలయంలో కిషన్, ఎంఈఓ కార్యాలయంలో నరసమ్మ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఇప్ప లక్ష్మి, వారి వారి కార్యాలయంలో సర్పంచులు ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులు జాతీయ పథకాన్ని ఎగరవేశారు.జెడ్పీటిసి రణం జ్యోతి శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఆప్షన్ సభ్యులు రహీముద్దీన్, ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ప్రజా ప్రతినిదులు అధికారులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-చిన్న శంకంపేట** : చిన్న శంకరంపేట మండల వ్యాప్తంగా 74వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి

**నవతెలంగాణ-దుబ్బాక** : రిపబ్లిక్ డేను పురస్కరించుకొని గురువారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట కమిషనర్ పాతూరి గణేశ్ రెడ్డి,మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట ఎంపీడీవో వెలేటి భాస్కర శర్మమండల వనరుల కేంద్రం ఎదుట ఎంఈఓ జోగు ప్రభుదాస్, తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఎంఆర్ఓ ఎండి.సలీంమియా లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ మెంబర్లు, ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి, ఏఎంసీ చైర్ పర్సన్ చింతల జ్యోతి కృష్ణ, సర్పంచ్లు, ఎంపీటీసీలు, ఆయా కార్యాలయాల సిబ్బంది ఉన్నారు.

















## రాయల్ ఫ్యామిలీ దాబాను ప్రారంభించిన ఎమ్మెల్యే



**నవ తెలంగాణ - దౌల్తాబాద్**

కేంద్రమైన దౌ ల్తాబాద్‌లో గురువా రం దుబ్బాక ఎమ్మె ల్యే మాధవనేని రఘునందన్‌రావు రాయల్ ఫ్యామిలీ దాబాను ప్రారంభిం చారు. అనంతరం ఉద్దేశించి మాట్లాడుతూ జంట నగరాల మాదిరిగా దౌల్తాబాద్ పట్టణం వ్యాపార పరంగా అభివృద్ధి చెందాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు పోతురాజు కిషన్ ఉపాధ్యక్షుడు స్వామి గడ్డమీది జిల్లా కార్యవర్గ సభ్యులు కుమ్మరి నర్సింలు జిల్లా అధికార ప్రతినిధి యాదగిరి ఎంపీపీ సంధ్యా రవీందర్ ఎక్స్ జెడ్ పి టి సి వీరమని భూపాల్ రెడ్డి , మాజీ సర్పంచ్ రామస్వామి గౌడ్ సర్పంచులు సురేందర్ రెడ్డి లావణ్య నరసింహారెడ్డి కేత కనకరాజు ముత్యంపేట రాజు ఉప సర్పంచ్ బొల్లం స్వామి, బండి రాజు, నరేష్, శ్రీకాంత్, స్వామి మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**నవ తెలంగాణ-దౌల్తాబాద్**

మండల పరిధిలోని సూరంపల్లి గ్రామంలో పుల్లఎల్లం తండ్రి లచ్చయ్య మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుం బాన్ని సూరంపల్లి గ్రామ సర్పంచ్ అయ్యగారి నర్సింలు గురువారం పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం చేశారు. సూరంపల్లి మాజీ ఎంపీటీసీ భీమయ్య గారి సత్యం ఏఎంసీ డైరెక్టర్ కొమ్మారెడ్డి వెంకట్ రెడ్డి వార్డ్ మెంబర్స్ పంజాల బాల నర్సాగౌడ్ తలారి నర్సింలు, దోమల పీటర్ గంగాధరి స్వామి ,సందుర్ల బాలకిషన్, రవి బొమ్మరాజు, ఒగ్గు ఐలయ్య, గట్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## ఏరియా ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స



**నవతెలంగాణ-దుబ్బాక**

దుబ్బాక పురపాలిక కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మరో అరుదైన శస్త్ర చికిత్స చేశారు.ఆసుపత్రి సూపరిండెంట్ డా. హేమరాజ్ సింగ్ తెలిపిన వివరాలు...సిరిసిల్లకు చెందిన కారంపూరి మానస (40) గత ఏడాదిన్నర నుండి "గాల్ స్టోన్స్"తో బాధపడుతుంది. కొద్దిరోజుల కిందట దుబ్బాక ఏరియా ఆసుపత్రిలో చేరికయింది. స్కానింగ్ చేయగా రాళ్లు ఉన్నట్లు గమనించడం జరిగింది. గురువారం మానసకు శస్త్ర చికిత్స చేసి (3 ఐ 3 సెంటీమీటర్ సైజు) గల 8 రాళ్లను తొలగించడం జరిగిందని చెప్పారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి మెరుగ్గా ఉందన్నారు. ఇలాంటి సమస్యతో బాధపడుతున్న వారు దుబ్బాక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి రావాలని డా.హేమరాజ్ సింగ్ కోరారు.

## మంత్రిని కలిసిన బత్తుల చంద్రం



**నవతెలంగాణ-సిద్దిపేట**

తెలంగాణ దళిత సంఘాల రాష్ట్ర అధ్యక్షులు బత్తుల చంద్రం తన పుట్టినరోజు సందర్భంగా గురువారం హైదరాబాదులో రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్ రావును మర్యాదపూర్వకంగా కలిసినట్టు తెలిపారు.

## కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడిగా రాజేందర్



**నవతెలంగాణ-బెజ్జంకి**

కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన బోనగిరి రాజేందర్ గురువారం నియమాకమైయ్యారు. తనపై నమ్మకంతో మండల ఉపాధ్యక్షుడి నియమాకానికి సహకరించిన మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్,నియోజకవర్గ ఇంచార్జీ కవ్వంపల్లి సత్యనారాయణ మండలాధ్యక్షుడు రత్నాకర్ రెడ్డి, జిల్లా,మండల నాయకులకు రాజేందర్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





**నవతెలంగాణ-తొగుట**

మండల వ్యాప్తంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం మండల కేంద్రంలో పోలీసు స్టేషన్ సిఐ కమలాక ర్,ఏ ఎఎంసి వద్ద మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య,కాన్గల్ పిఏసీఎస్ కార్యాలయం వద్ద చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో శ్రీధర్,మండల వన రుల కేంద్రం వద్ద ఎంఈఓ యాదవ రెడ్డి,తహశీల్దా ర్ కార్యాలయం వద్ద ఎఫ్ఏఓ డిటి మహమ్మద్ జహీర్, గ్రామ పంచాయతీ కార్యాలయల వద్ద సర్పంచ్ లు,యువజన, కుల,సంఘాల ఆధ్వర్యం లో, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల, కస్తూర్బా పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు,రెసి డెన్షియల్ బాలికల పాఠశాల, జూనియర్ కళాశాల లో ప్రిన్సిపల్ జండా ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. పాఠశాలల్లో విద్యార్థులకు క్రీడాపోటీ లు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు.

**నవతెలంగాణ-దుబ్బాక రూరల్**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా నూతన అక్బర్ పెట్ భూమ్పల్లి మండల పరిధిలోని చిట్టాపూర్‌లో గురువారం విద్యుత్ శాఖ సెక్షన్ ఆఫీస్ ఎదుట ఏఈ కనకయ్య జెండా ఎగరేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూఎందరోమహానుభావులు పోరాట వల్ల ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. వారి త్యాగాలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. దేశ ప్రజలందరికీ మహానుభావుల జీవిత చరిత్రలు స్ఫూర్తి దాయకమన్నారు. కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్లు రాములు, యాకూబ్ అలీ, లైన్ మెన్ రాజయ్య, రాజిరెడ్డి జూనియర్ లైన్ మెన్ ఇలియాజ్, నారాయణరెడ్డి ,యాదగిరి రాజం ఆర్ట్, చంద్రారెడ్డి ,శేఖర్ ,హలీం ,మైసయ్య పాల్గొన్నారు.

## తప్పిపోయిన.. గేదెను అమ్ముకున్నారు!

**- బేగంపేటలో ఆలస్యంగా వెలుగులోకచ్చిన వైనం**

**నవతెలంగాణ-బెజ్జంకి**

ఆకస్మాత్తుగా తప్పిపోయిన గేదెను గుట్టుచప్పుడు కాకుండ మండలేతర వ్యాపారస్తునికి అమ్ముకున్న విషయం గురువారం మండల పరిధిలోని బేగంపేట గ్రామంలో ఆలస్యంగా వేలుగులోకచ్చింది.మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన రైతు జాల రమణ రెడ్డికి చెందిన గేదే సంక్రాంతి పండుగకు పూర్వం ఆకస్మాత్తుగా అర్థరాత్రి సమయంలో పారిపోయింది.పారిపోయిన గేదేను బేగంపేట గ్రామానికి చెందిన వ్యక్తి బందించి దళారుల సహాయంతో మరుసటి రోజు గన్నేరువరం మండలం హన్మాజిపల్లి గ్రామానికి చెందిన గేదే వ్యాపారస్తునికి విక్రయించాడు.గేదేను కోనుగోలు చేసిన వ్యక్తి గేదేను కోతకోసే వ్యాపారస్తులకు విక్రయించినట్టు సమాచారం.గేదే తప్పిపోయిందని గాళింపు చేపట్టిన యాజమానికి బేగంపేట గ్రామానికి చెందిన వ్యక్తి గుట్టుచప్పుడు కాకుండా విక్రయించిన సమాచారం తెలియడంతో ఇరుగ్రామాల ప్రజాప్రతినిధులను సంప్రదించి విజ్ఞప్తి చేసుకున్నాడు. విషయం బహిర్గతమవ్వకుండా బేగంపేట గ్రామస్తుడు ప్రజాప్రతినిధులను వేడుకోనగా తప్పిపోయిన గేదే యాజమానికి అన్యాయం చేయడానికి ప్రజాప్రతినిధులు ప్రయత్నాలు చేస్తున్నట్టు విమర్శలు వినిపిస్తున్నాయి. తప్పిపోయిన గేదేను గుట్టుచప్పుడు కాకుండ విక్రయించుకున్న వ్యక్తికి న్యాయం చేసేలా ప్రజాప్రతినిధులు వత్తాసు పలుకుతున్నారని బేగంపేట గ్రామంలో ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

# బస్వాపూర్‌లో చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ



**నవతెలంగాణ జగదేవపూర్**

జగదేవ్ పూర్ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా దొరలు దేశ్‌ముఖ్ లకు ఎదురొడ్డి పీడిత ప్రజల విముక్తి కోసం ఉద్యమం సాగించిన చాకలి ఐలమ్మ తెలంగాణ వీరవనితగా ప్రఖ్యాతిగాంచిందని విషయం తెలిసిందే. జగదేవ్‌పూర్ మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామ సర్పంచ్ ఆలేటి మమతా ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో గురువారం గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న తెలంగాణ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మమతా ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ సబ్బండ వర్గాలకు స్ఫూర్తిగా నిలిచిందని స్పష్టం చేశారు. గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమని విగ్రహ నిర్మాణానికి తనవంతుగా పూర్తి సహకారం అందజేస్తానని చెప్పారు. మండల సహకార బ్యాంకు చైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన ఉద్యమకారులను ప్రతి ఒక్కరు స్మరించుకోవాల్సిన అవసరముం దన్నారు. ములుగు డివిజన్ ఆత్మకమిటీ చైర్మన్ గుండ రంగారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ కోసం పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మకు సిఎం కెసిఆర్ చరిత్రలో సముచితమైన స్థానాన్ని కల్పించారని పేర్కొన్నారు. మండల రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ మాట్లాడుతూ సబ్బండ వర్గాల విముక్తి కోసం పోరాటం సాగించిన రజక జాతిముద్దు బిడ్డ చాకలి ఐలమ్మ అందరికీ ఆదర్శనీయురాలని విగ్రహ నిర్మాణంలో అన్ని వర్గాల ప్రజలు పాలుపంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ రైతు ప్రధాన కార్యదర్శి ఆలేటి లోలాకర్ రెడ్డి, బిఆరెస్ సంతోష్ రెడ్డి, నర్సింహ్మారెడ్డి, ఏఎంసి డైరెక్టర్ యాదగిరి, ఉపసర్పంచ్ ఆలేటి అనసూయ, నర్సింహ్మారెడ్డి, బంగార్ రెడ్డి, రాజిరెడ్డి, నర్సింహ్మారెడ్డి, బాలకిష్టయ్య, సురేందర్ రెడ్డి, శివారెడ్డి, అంబేడ్కర్ సంఘం నాయకులు ప్రశాంత్, శ్రీకాంత్, కృష్ణ, రవి, నర్సింలు, సుధాకర్, వార్డు సభ్యులు యశోద, లక్ష్మీ, ఏగొండ మండల రజక సంఘం నాయకులతో పాటు బస్వాపూర్ రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆఫ్ మారథాన్ రన్నింగ్ పోటీలను విజయవంతం చేయాలి



**నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్**

సిద్దిపేట జిల్లాతో పాటుగా, చుట్టుపక్కల జిల్లాల ఆసక్తి కలిగిన యువతీ యువకులు ఉత్సాహవంతులు ఆఫ్ మారథాన్ రన్నింగ్ పోటీలలో పాల్గొని విజయవంతం చేయాలని సీపీ. ఎన్. శ్వేత అన్నారు. హుస్నాబాద్ రన్నింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12 న హుస్నాబాద్ పట్టణం అక్కన్నపేట రోడ్డు ఎనే వద్ద నుండి ఆఫ్ మారథాన్ పోటీలు నిర్వహించనున్న నేపథ్యంలో గురువారం సీపీ ఆఫిస్ లో ఆమె రన్నింగ్ పోటీలకు సంబంధించిన ఆన్లైన్ రిజిస్ట్రేషన్ లింక్ ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆఫ్ మారథాన్ లో పాల్గోనాలనుకునే వారు https://husnabadrun.iq301.com ఆన్లైన్ రిజిస్ట్రేషన్ లింక్ ఓపెన్ చేసి వారి వివరాలు నమోదు చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆమె సూచించారు. అనంతరం హుస్నాబాద్ రన్నింగ్ అసోసియేషన్ అధ్యక్షులు అమ్మిగల్ల రమేష్ మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ చార్జీలను చెల్లించి పేరు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, రన్నింగ్ పోటీలను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు, ఎమ్మెల్యే వడితల సతీష్ కుమార్, సీపీ శ్వేత లు కలసి ప్రారంభిస్తారని తెలిపారు. విజేతలకు నగదు పురస్కారం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రన్నింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బొడుమల్ల సంపత్, సెక్రటరీ మహేందర్, అడిషనల్ డిసిపి అడ్మిన్ మహేందర్, ఏసీపీ లు సతీష్, రమేష్, దేవారెడ్డి, ఫణిందర్, ఎస్బి ఇన్స్పెక్టర్ రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.